# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 144 | హైదరాబాద్ | సోమవారం 24-11-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

వాయు సేనలో.. విశిష్ట ఉద్యోగాలు

## ప్రభుత్వాలతో ..
# పోటీపడి సేవ చేశారు

సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి



11లో

- పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన






11లో

## మానవ రూపంలో అవతరించిన
# దేవుడు సత్యసాయి

పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు


- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ




## బహ్రెయిన్‌హైదరాబాద్ విమానానికి
# బాంబు బెదిరింపు...

- బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు
- గల్ఫ్ ఎయిర్ విమానాన్ని ముంబైకి మళ్లించిన అధికారులు
- ఈ-మెయిల్ ద్వారా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన బెదిరింపు సందేశం
- తనిఖీల అనంతరం హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం

11లో



## ఏక్యూ ఖాన్ అణు నెట్‌వర్క్‌ను కూల్చిన
# 'మ్యాడ్ డాగ్'..

సంచలన విషయాలు చెప్పిన అమెరికా మాజీ స్పై

- పాక్ అణు శాస్త్రవేత్త ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్‌ను కూల్చానన్న మాజీ సీఐఏ అధికారి
- ఏక్యూ ఖాన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అని అభివర్ణించిన జేమ్స్ లాలర్
- తప్పుడు విడిభాగాలు సరఫరా చేసి అణు కార్యక్రమాలను దెబ్బతీశామని వెల్లడి
- లిబియా అణు కార్యక్రమాన్ని నిలిపివేయించడంలో కీలక పాత్ర పోషించామని స్పష్టీకరణ
- ఇరాన్‌కు అణ్వాయుధం అందితే పెను ప్రమాదమని హెచ్చరిక



11లో

## ప్రీలాంచ్ మోసాలకు
# అడ్డుకట్టపడేనా..?






12లో

అమాయకులు కొందరు ఈజీ మనీ కోసం అర్రులు చాస్తుంటారు.. ప్రీ లాంచ్ ఆఫర్లు అనగానే ఎగిరి గంతేస్తారు.. మరికొందరు పేదవారు సులువుగా తక్కువ ధరలో ప్లాట్ దొరుకుతుంది కదా అని తాము కష్టపడి సంపాదించిన పైకాన్ని అక్రమార్కుల చేతుల్లో పోసి, చివరకు మోసపోయామని తెలుసుకుని లబో దిబోమంటుంటారు.. అయితే ప్రీలాంచ్ అనే వ్యవహారం చట్టప్రకారం చెల్లదు.. కానీ చట్టంలోని కొన్ని లొసుగులను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులైన రియల్టర్లు ప్రీలాంచ్ పేరుతో భారీ ఎత్తున దోపిడీలకు పాల్పడుతున్నారు.. వీరు తమ పలుకుబడితో.. డబ్బుతో వ్యవస్థలను సైతం తారులారు చేసేస్తారు.. ఎవరినైనా కొనేస్తారు.. ఒకవేళ పట్టుబడితే మేనేజ్ చేస్తారు.. వారంలోపు బెయిల్ పై బయటకు వస్తారు.. కోర్టులో కేసు నడుస్తున్నందున వారిపై ఎవరు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేరు.. అక్రమంగా సంపాదించిన డబ్బులతో సదరు మోసగాళ్లు లైఫ్ ని ఎంజాయ్ చేస్తుంటారు.. కానీ మోసపోయిన బాధితులు నరకం అనుభవిస్తుంటారు.. కొంతమంది భరించలేక ఆత్మార్పణ చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి..

## కెనడా కీలక నిర్ణయం...
### భారత సంతతి కుటుంబాలకు భారీ ఊరట!

- కెనడా పౌరసత్వ నిబంధనలలో కీలక మార్పులు
- భారత సంతతితో పాటు వేలాది కుటుంబాలకు లబ్ధి



11లో

## 6100 మంది మహిళలు..
# ‘ఘూమర్’తో రికార్డు సృష్టించారు!

**ఘూమర్.. రాజస్థాన్ సంప్రదాయ జానపద నృత్యం. పెళ్లిళ్లు, పండగలు, ఇతర ప్రత్యేక సందర్భాల్ని ఈ నృత్యంతోనే సెలబ్రేట్ చేసుకుంటారు అక్కడి మహిళలు. ఇలాంటి సంప్రదాయ నృత్యం ప్రాముఖ్యాన్ని, మహిళా శక్తిని విశ్వవ్యాప్తం చేయాలని సంకల్పించింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఈ ఆలోచనతోనే ఇటీవలే ఆ రాష్ట్రంలో తొలి ‘ఘూమర్ ఫెస్టివల్’ని నిర్వహించింది. ఈ వేడుకల్లో పాల్గొనడానికి రాజస్థాన్ వ్యాప్తంగా వేలాది మహిళలు జైపూర్ సెంట్రల్ పార్క్‌కి తరలివచ్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఘూమర్ నృత్యం చేస్తూ సందడి చేశారు. ఇలా దాదాపు 6100 మందికిపైగా మహిళలు కలిసి చేసిన ఈ ఫోక్ డ్యాన్స్ ‘ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్’లో చోటు దక్కించుకుంది.**



### నారీ శక్తికి ప్రతీక!

రాజస్థాన్ సంప్రదాయ నృత్యమైన ఘూమర్ అక్కడి భిల్ తెగలో పుట్టింది. చదువుల తల్లి సరస్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి ఆ తెగ ప్రజలు ఈ నృత్యాన్ని ప్రదర్శించేవారట! అయితే కాలక్రమేణా దీన్ని రాజవంశానికి చెందిన మహిళలూ చేయడం ప్రారంభించారు. తరతమ భేదాల్లేకుండా, చిన్నాపెద్ద తేడాల్లేకుండా ఇప్పుడు అక్కడి ప్రతి మహిళ రంగురంగుల గాగ్రాలు, తలపై వెయిల్ ధరించి.. ఒంటి నిండా ఆభరణాలతో నిండుగా మెరిసిపోయారు. పలు రాజస్థానీ పాటలకు లయబద్ధంగా స్టెప్పులేస్తూ ప్రేక్షకుల్లో జోష్ నింపారు. ఇలా ఈ ఘూమర్ ఉత్సవంలో దాదాపు 6100 మందికిపైగా మహిళలు, అమ్మాయిలు పాల్గొన్నారు. వీరంతా కలిసి ఒకేసారిగా డ్యాన్స్ చేయడం చూపరులకు కనువిందు చేసింది. అంతేకాదు.. ఈ ఈవెంట్ కలిసి ఘూమర్ డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు.

‘ఇది రాజస్థాన్ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించే వేడుక మాత్రమే కాదు.. మన పండగలు, ఆచార వ్యవహారాలు, జానపద నృత్యాలు, సంగీతాన్ని భవిష్యత్ తరాలకు అందించే వేదిక కూడా! రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఇందులో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. వాళ్లందరికీ అభినందనలు! ఇకపై ఏటా ఈ ఫెస్టివల్‌ని





జీవనశైలిలో ఓ భాగమైందీ డ్యాన్స్. గాగ్రా వంటి నిండైన సంప్రదాయ దుస్తులు, తలపై వెయిల్ ధరించి గుండ్రంగా తిరుగుతూ లయబద్ధంగా స్టెప్పులేయడమే ఈ నృత్య శైలి. పెళ్లిళ్లు, పేరంటాలు, పండగలు.. ఇలా ఆ రాష్ట్రంలో జరిగే ప్రతి అకేషన్ ఈ ఫోక్ డ్యాన్స్ లేనిదే పూర్తి కాదని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇలా అక్కడి మహిళల నృత్య నైపుణ్యాలకు, నారీ శక్తికి నిదర్శనంగా నిలుస్తుందీ నృత్యం.

### ‘రికార్డు’ నృత్యం!


ఇలాంటి ప్రతిష్ఠాత్మక నృత్యం ప్రాముఖ్యాన్ని విశ్వవ్యాప్తం చేయాలన్న సంకల్పంతోనే ఇటీవలే ‘తొలి ఘూమర్ ఫెస్టివల్’ని నిర్వహించింది రాజస్థాన్ ప్రభుత్వం. జైపూర్‌లోని సెంట్రల్ పార్క్ ఈ వేడుకకు వేదికైంది. ఆ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళలు ఇక్కడికి తరలివచ్చారు. ‘ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్’లోనూ చోటు దక్కించుకుంది. తద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇక ఇదే వేడుకలో కొంతమంది మహిళలు కత్తిసాము, దాండియా.. వంటి నైపుణ్యాల్నీ ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

### అలా విజయవంతమైంది!

అయితే ఈ అతిపెద్ద డ్యాన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఉత్సాహం కనబరిచిన ఈ మహిళలంతా గత కొన్ని వారాలుగా ఈ డ్యాన్స్ రిహార్సల్స్ చేశారట! వృత్తిఉద్యోగాలు, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమైనప్పటికీ.. వీలు కుదుర్చుకొని మరీ ఘూమర్ సాధన చేయడంతోనే ఈ కార్యక్రమం విజయవంతమైనట్లు.. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దియా కుమారి అక్కడి మహిళల విజయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె.. అక్కడి మహిళలతో నిర్వహిస్తాం..’ అంటూ చెప్పుకొచ్చారు.

### డిప్యూటీ సీఎం.. మంచి మనసు!

రాజస్థాన్ రాజ కుటుంబానికి చెందిన దియా.. ఆ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. సమాజ సేవే పరమావధిగా భావించే ఆమె.. రెండు స్వచ్ఛంద సంస్థల్నీ నిర్వహిస్తున్నారు. ఈ వేదికగా రెండు స్కూళ్లను నడుపుతూ వేలాది మంది చిన్నారులకు ఉచిత విద్యను అందిస్తున్నారు. తద్వారా వారి ఉన్నత భవితకు బాటలు వేస్తున్నారు. మరోవైపు మహిళా సాధికారతకూ కృషి చేస్తున్నారీ రాజకుమారి. ‘ప్రిన్సెస్ దియా కుమారి ఫౌండేషన్’ పేరుతో ఓ ఎన్జీవోను స్థాపించిన ఆమె.. ఈ వేదికగా మహిళల్ని విద్యావంతుల్ని చేస్తూ, ఆయా నైపుణ్యాలు నేర్పిస్తూ.. వాళ్లకు స్వయం ఉపాధి మార్గాల్ని చూపిస్తున్నారు.





# చరిత్రలో ఈ రోజు
## నవంబర్ 24

NOV 24

* 1859 : ఛార్లెస్ డార్విన్ తన “ఆరిజిన్ ఆఫ్ స్పీసీస్” ను ప్రచురించాడు.
* 1880 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జననం (మ.1959). (చిత్రంలో)
* 1924 : తెలుగు, తమిళ, హిందీ సినిమా దర్శకుడు తాతినేని ప్రకాశరావు జననం (మ.1992).
* 1952 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు బ్రిజేష్ పటేల్ జననం.
* 1953 : ఆంధ్ర విశ్వకళా పరిషత్, హిందీ విభాగములో ఆచార్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ జననం.
* 1955 : ఇంగ్లాండుకు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఇయాన్ బోథం జననం.
* 1961 : భారతీయ రచయిత్రి, ఉద్యమకారిణి అరుంధతీ రాయ్ జననం.



భోగరాజు పట్టాభి సీతారామయ్య



## పుట్టపర్తిలో సత్యసాయి
# శతజయంతి ఉత్సవాలు

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.











# భారీ ఉగ్ర కుట్ర బయటపడినా.. ఇంటి కిరాయిపైనే ఆయన దృష్టంతా..!

ఢిల్లీ పేలుడు ఘటనతో ముడిపడిన ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా టెర్రర్ మాడ్యూల్ సభ్యులు అద్దెకు తీసుకున్న ఫరీదాబాద్‌లోని ఇంటి యజమాని మౌల్వీ ఇష్తియాక్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ వ్యవహారంపై ఒకవైపు సీరియస్ విచారణ కొనసాగుతుండగా.. మరోవైపు ఆయన మాత్రం అరెస్టయిన ఆ సభ్యుల నుంచి తన అద్దె ఇప్పించాలని పట్టుబడుతుండటం గమనార్హం. ఆయనకు కేసు తీవ్రత అర్థం కావడం లేదని, కేవలం కిరాయిపైనే మొత్తం దృష్టి ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్ర నెట్‌వర్క్‌లో కీలక సభ్యుడు డా.ముజమ్మిల్‌ను అరెస్టు చేసి, విచారించిన సమయంలో తొలిసారి ఇష్తియాక్ పేరు బయటకు వచ్చింది. ముజమ్మిల్ నుంచి రాబట్టిన సమాచారం ఆధారంగానే.. ఫరీదాబాద్‌లోని అద్దె ఇంట్లో భారీఎత్తున పేలుడు పదార్థాల సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ ఇంటి యజమాని, హరియాణాలోని మేవాత్‌కు చెందిన ఇష్తియాక్‌ను అరెస్టు చేశారు. ఆయన్ను విచారించగా.. ఈ ఏడాది ప్రారంభంలో ముజమ్మిల్, ఉమర్‌లు తన వద్దకు వచ్చి ఎరువుల పేరిట కొంత సామగ్రిని ఇంట్లో నిల్వ చేయమని కోరారని, నెలకు రూ.2,500 చెల్లిస్తామని చెప్పారన్నారు. మౌల్వీ ఇష్తియాక్‌కు పరిస్థితి తీవ్రత గురించి ఆందోళన లేదని, ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తన ఇంటి కిరాయిపైనే దృష్టంతా ఉందని అధికారులు తెలిపారు. పేదరికంతో నలుగురు పిల్లలు, కుటుంబాన్ని పోషించేందుకు ఇబ్బంది పడుతున్న ఆయన.. ఆ అద్దె బకాయిని వసూలు చేసి ఇస్తే ఇంటికి పంపుతానని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఒకవైపు తీవ్ర నేరం.. మరోవైపు అద్దె కోసం తీరని ఆందోళన.. ఉగ్ర



కేసుల్లో ఇలా అనేక భిన్న కోణాలు ఉంటాయని అధికారులు తెలిపారు. తదుపరి విచారణ కోసం ప్రస్తుతం ఆయన్ను జమ్మూకశ్మీర్ రాష్ట్ర దర్యాప్తు సంస్థకు అప్పగించినట్లు చెప్పారు.

## ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు: చండీగఢ్ బిల్లుపై కేంద్రం

కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని పంజాబ్‌లోని పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందరితో చర్చలు జరిపిన



తర్వాతే బిల్లుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. "చండీగఢ్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిపాదనలో చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల గురించి ఏమీ లేదు. చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే ప్రణాళిక లేదు" అని హోంమంత్రిత్వ శాఖ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ఇటీవల ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. అయితే చండీగఢ్ తమ రాష్ట్రానికే చెందాలని కోరుతున్న పంజాబ్ నేతలు కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. దీనిపై పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.



## క్రిస్మస్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

* **పాస్టర్ ప్రభుదాస్ కి ఘన సన్మానం**

సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 23: జిల్లా కేంద్రం లోని చర్చి కాంపౌండ్ లో సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ 150 సంవత్సరాల వార్షికోత్సవాలలో సూర్యాపేటకు చెందిన తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ వైస్ ప్రెసిడెంట్, స్థానిక సి బి సి సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం ప్రభుదాసుకి రాష్ట్ర బాప్టిస్ట్ సంఘాల స్థాయిలో లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఇచ్చి మెమొంటోతో సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సూర్యాపేటలో వివిధ చర్చిల పాస్టర్లు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాస్టర్స్ జిల్లా చైర్మన్ మామిడి సాంసన్ మాట్లాడుతూ బాప్టిస్ట్ సంఘంలో సుదీర్ఘకాలం 41 సంవత్సరాలుగా పాస్టర్ గా పనిచేసిన వారికి లైఫ్ టైం అచీవ్మెంట్ అందుకోవడం సంతోషంగా ఉందని వారి సేవా జీవితం ఎందరికో మార్గదర్శకంగా ఉంటుందని వారిని కొనియాడారు, అనంతరం వారిని సూర్యపేట పాస్టర్లు సన్మానించారు. డిసెంబర్ 16 వ తారీకు జూనియర్ కాలేజ్ లో జరగబోయే క్రిస్మస్ సంబరాలు పోస్టర్ను పాస్టర్ ల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటులు పాస్టర్ రాజా హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లు,బిషప్ సాల్మన్ రాజు, మీసాల ప్రభుదాస్, డి పాల్, జాన్ మార్క్, గాబ్రియల్, సాయిని జాకబ్, సామ్యూల్ కిరణ్, పుల్లూరు డానియల్, బాబురావు, హజర్య, పుల్లూరు డానియల్, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పూర్ణ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీజేఐగా సోమవారం ప్రమాణం చేయనున్న జస్టిస్ సూర్యకాంత్

భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. నవంబరు 24వ తేదీన సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించబోతున్నారు. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్



జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హరియాణా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ హరియాణా అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు. 2018 అక్టోబరు 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఆయన ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు.

## డీఎంకే విభజన రాజకీయాలు చేస్తోంది

**: టీవీకే చీఫ్ విజయ్**

తమిళనాడులోని అధికారిక డీఎంకే పార్టీ ప్రజలను విడదీసేలా రాజకీయాలు చేస్తోందని టీవీకే చీఫ్, సినీ నటుడు విజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన తన రాజకీయ ప్రచారాన్ని నేటి నుంచి పునః ప్రారంభించారు. కాంచీపురం జిల్లాలో ఓ ఇండోర్ సదస్సులో ప్రసంగించారు. డీఎంకేది దోపిడీ భావజాలమని విజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ వారసత్వ రాజకీయాలకు, ర్యాడికల్స్‌కు నిలయమన్నారు. సమానత్వం కోసం తన పాలసీలను ఆయన వివరించారు. రెండు నెలల క్రితం కరూర్‌లో తొక్కిసలాట తర్వాత నిలిచిపోయిన ఆయన రాజకీయ ప్రచారం తిరిగి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు



చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సదస్సు కోసం ఓ ప్రైవేటు కాలేజీ ప్రాంగణాన్ని ఎంచుకొన్నారు. దాదాపు 1500 మందికి క్యూఆర్‌కోడ్ పాస్‌లు ఇచ్చి.. వారిని మాత్రమే అనుమతించారు. సభకు వచ్చే వారి కోసం ఆహారం, నీరు, ఇతర ఏర్పాట్లు చేశారు. అనుమతులు లేని వారు చొరబడకుండా ప్రాంగణం చుట్టూ షీట్లను అమర్చారు.

## కోర్టు సమస్యలపై ప్రభుత్వ విప్ కు న్యాయవాదుల వినతి పత్రం

వేములవాడ, నవంబర్ 23 (భారత శక్తి) : వేములవాడ కోర్టు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన అడిషనల్ కోర్టు,గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించుట, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపడం కొరకు తదితర సమస్యలపై ప్రభుత్వ విప్ కు వినతి పత్రం అందజేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్ ఆది హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు సదానందం తెలిపారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తానన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు, అనంతరం ప్రభుత్వ విప్ కు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్య నారాయణరెడ్డి, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్, పెంట రాజు,రాజశేఖర్ రెడ్డి, నాగుల సంపత్ కుమార్,పంపరి శంకరయ్య,పిల్లి మధు, కనికరపు శ్రీనివాస్, గుజ్జే మనోహర్, తిరుపతి, కనపర్తి రాజశేఖర్, గుడిపల్లి మహేష్ పాల్గొన్నారు.



# బీసీల బతుకులతో చెలగాటం: కాంగ్రెస్‌పై తలసాని సంచలన ఆరోపణలు

తెలంగాణ బ్యూరో: తమ బతుకులతో కాంగ్రెస్ పార్టీ చెలగాటం ఆడుతున్నదని.. ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు ఎగ్గొట్టాలని చూస్తున్నారని.. ప్రభుత్వంలో వణుకు పుట్టిస్తామని అన్నారు. ఈ నెల 29న తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ కార్యక్రామాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారని.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ గెలిస్తే ఆరు నెలల్లోగా ఆ హామీని అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సంవత్సరం తర్వాత కులగణన అని భారీ మోసానికి తెరలేపారని.. కులగణన ఎక్కడా సక్రమంగా జరిగిన దాఖలాలు లేవని అన్నారు. సీఎం 62,000 మంది లెక్క తేలలేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని.. మళ్లీ కులగణన చేసినా తప్పుడు లెక్కలతో సరిపెట్టారని ఆరోపించారు. ఆదరాబాదరాగా జీవోలు తీశారని. ఆ ది చెల్లదని తాము వ్యతిరేకిస్తున్నా మళ్లీ ఇప్పుడు



డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జిల్లాల్లో ధర్నాలు**

నేడు తెలంగాణ భవన్‌లో నిర్వహించే బీసీ నాయకుల సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు సైతం హాజరవుతారని తలసాని వెల్లడించారు. బీసీ లీడర్లంతా కలిసి సీరియస్‌గా చర్చించబోతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో జిల్లాలలోనూ ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్, జస్టిస్ ఈశ్వరయ్య సైతం పాల్గొంటారని.. అందరిని కలుపుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. 70 ఏళ్ల తర్వాత కూడా తమ హక్కులు తమకు రాకపోతే భిక్షం ఎత్తుకోవాలా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. బీసీ కులాలకు రిజర్వేషన్లు రాకుండా కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు బీసీ రిజర్వేషన్ల పెంపుపై మద్దతు తెలిపితే ఏం పొడిచావు రేవంత్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఎగ్గొట్టే కుట్ర రేవంత్‌రెడ్డి చేస్తున్నారని.. వెంటనే బీసీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## సైబర్ ఎటాక్ జరిగిందని వెళ్తే లేడీ యాంకర్‌పై సీసీఎస్ పోలీసుల దౌర్జన్యం!




హైదరాబాద్, నవంబర్ 23 (భారత శక్తి): సైబర్ నేరగాళ్లు తన ఫోన్ ను హ్యాక్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేయడానికి వెళ్తే సైబర్ క్రైమ్ పోలీసులు పట్టించుకోకపోవడమే కాకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఓ మహిళా యాంకర్ సంచలన ఆరోపణలు చేశారు. ఫిర్యాదు చేయడనానికి వెళ్లిన తనపై పోలీసులు జులుం ప్రదర్శించారని ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో సైబర్ నేరగాళ్ళు ముప్పేట దాడి చేశారు. ఏకంగా రాష్ట్ర కేబినెట్ మంత్రుల వాట్సాప్ మీడియా గ్రూప్‌లను హ్యాక్ చేసి ఎస్ బీఐ కేవైసీ పేరుతో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. ఈ క్రమంలో ఓ న్యూస్ చానల్‌లో పని చేస్తున్న లేడీ యాంకర్ ఫోన్ సైతం సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి అర్జంట్‌గా డబ్బులు కావాలని ఆమె ఫోన్ లో ఉన్న కాంటాక్ట్ నంబర్లలో మెసేజులు పంపించారు. ఇది నిజమే అని నమ్మిన ఆమె బంధువులు, స్నేహితులు హుటాహుటీనా డబ్బులు పంపించగా వాటిని సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఇలా దాదాపు ఐదు లక్షల రూపాయల వరకు సైబర్ నేరగాళ్లు కాజేసినట్లు బాధితురాలు ఆరోపించారు. అయితే ఈ విషయంలో ఫిర్యాదు చేసేందుకు ఇవాళ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. తన ఫిర్యాదును పోలీసులు తీసుకోకపోగా ఆదివారం స్టాఫ్ ఎవరూ ఉండరని తర్వాత రమ్మని ఉచిత సలహాలు ఇస్తున్నారని ఆరోపించారు. హ్యాక్ కామన్.. డబ్బులు పోతే మేమేం చేస్తాం. అసలు బాధితులు మీరు కాదని అసలైన బాధితులు ఫిర్యాదు చేస్తేనే కంప్లయింట్ తీసుకుంటామని చెప్పినట్లు ఆరోపించారు. అయితే ఫిర్యాదు చేయడానికి వస్తే పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని సదరు యాంకర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న క్రమంలో తమపైనే ఫిర్యాదు చేస్తావా దౌర్జన్యంగా వ్యవహరించారని బాధితురాలు ఆరోపించారు. సీసీఎస్ పోలీసులను ఆశ్రయించడానికి ముందే తాను తెలంగాణ సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేస్తే అక్కడ కనీసం స్పందించడం లేదని స్పందించినా వెయిటింగ్‌లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా జర్నలిస్టు విషయంలో పోలీసులు ఇలా వ్యవహరిస్తే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరి ఈ వ్యవహారంపై పోలీసులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

## స్థానిక ఎన్నికల ఖర్చుపై ఈసీ క్లారిటీ

* **ఆంజనేయ గుడితో పాటు.. చిల్లా తరలింపునకు అంగీకారం**




హైదరాబాద్, నవంబర్ 23 (భారత శక్తి): రాష్ట్రంలో త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు కీలక అప్డేట్ ప్రకటించారు. సర్పంచ్ ఎన్నికల్లో ఎంత ఖర్చు పెట్టాలి అనే విషయంపై క్లారిటీ ఇచ్చారు. ఇటీవల కాలంలో జనాభా లెక్కలు జరగనందున 2011 లో జరిగిన సెన్సెస్ ఆధారంగా ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు. 5 వేల పైగా ఓటర్లకు పైగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.2.50 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని, 5 వేల లోపు ఓటర్లు ఉంటే రూ.1.50 లక్షలు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. 5 వేలకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో వార్డు సభ్యులు రూ.50 వేలు, 5 వేలకు తక్కువగా ఉన్న గ్రామాల్లో రూ.30 వేల చొప్పున మాత్రమే ఖర్చు పెట్టాలని ఎన్నికల అధికారులు వివరించారు. ఇక మరోవైపు స్థానిక ఎన్నికల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఒకటీ రెండు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ కిడా వచ్చే అవకాశం ఉండటంతో.. డిసెంబర్ రెండు లేదా మూడో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.



## న్యాయవాద వృత్తి కత్తి మీద సాము లాంటిది..

ఓపిక, సహనం...ఈ వృత్తిలో చాలా అవసరం

ఎల్బీనగర్, నవంబర్ 23 (భారత శక్తి): న్యాయవాదుల గెట్ టుగెదర్ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించిన మాజీ జిల్లా జడ్జి, హై కోర్టు న్యాయవాది జీ.అనిల్ కిరణ్ కుమార్.ప్రత్యేక అతిథిలుగా కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ వికలాంగుల సంక్షేమ విభాగం చైర్మన్ ముత్తినేని వీరయ్య,సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్.కొత్తపేటలోని స్పైసి హబ్ లో న్యాయవాదుల గెట్ టు గెదర్ సందర్భంగా... సీనియర్ న్యాయవాది బుద్దె కమలాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు న్యాయ వాదులు హాజరైనారు.ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా జడ్జి, హై కోర్టు సీనియర్ న్యాయవాది అనిల్ కిరణ్ కుమార్ హాజరై న్యాయవాదులకు అనేక సూచనలు చేశారు. న్యాయవాది వృత్తి కత్తి మీద సాము లాంటిదని, చాలా ఓపిక అణుకువ, సహనం అవసరమని, క్రమశిక్షణ చాలా ముఖ్యమైనదని హితవు చెప్పారు. ఇదే కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ వికలాంగ సంక్షేమ చైర్మన్ ముత్తినేని వీరయ్య, తెలంగాణ పీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ కంపల్లి ఉదయ్ కాంత్, సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ ఇంకా సీనియర్ న్యాయ వాదులు పాల్గొని ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు.

## దారుణ రోడ్డు ప్రమాదం...
## ఇద్దరు స్నేహితుల దుర్మరణం

ఎల్బీనగర్, నవంబర్ 23 (భారత శక్తి): సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలో, పిల్లర్ నంబర్ 1618 వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.కొత్తపేట పరిధిలోని మోహన్ నగర్, టెలిఫోన్ కాలనీ ప్రాంతాలకు చెందిన ఇద్దరు స్నేహితులు మధు, హరీష్ ఇద్దరు కలిసి బైక్‌పై అతివేగంతో ప్రయాణిస్తుండగా వాహనం నియంత్రణ కోల్పోయి మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది.ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు స్థానిక ప్రాంతంలోని సీసీ కెమెరాల్లో నమోదైనట్లు పోలీసులు తెలిపారు.




ప్రమాదం జరిగిన తీరు చూస్తే అతివేగమే ఇద్దరి యువకుల మరణానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు.

## నేటి నుంచి రైతన్నా...మీకోసం:జిల్లా కలెక్టర్

* **వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు**

వై ఎస్ ఆర్ కడప,నవంబర్ 23(భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ఈ నెల 24 నుంచి రైతన్నా... మీకోసం కార్యక్రమంను అమలు చేస్తోందని జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించేందుకు తగు కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖ అధికారులను టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని,ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు ప్రతీ రైతుఇంటికి ప్రజా ప్రతి నిధులు,అధికారులు వెళ్లనున్నారనితెలిపారు . డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్ట నున్నారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు,మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొనాలన్నారు. అన్నదాతల



సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకు రావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను,నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వాల మద్ధతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టారని,ఈ పంచ సూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని, రైతులతో పాటు పాడి రైతులు,పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్య క్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలని, దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడానిర్వహించాలన్నారు.ప్రతి రైతు సేవా కేంద్రాల్లో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని,శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహించాలన్నారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రముఖ రచయిత్రి కన్నుమూత

హైదరాబాద్, నవంబర్ 23 (భారత శక్తి): సాహితీ లోకం మరో రచయిత్రిని కోల్పోయింది. ప్రముఖ రచయిత్రి తెన్నేటి సుధాదేవి రామరాజు తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న సుధాదేవి ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో నల్లకుంటలోని వారి స్వగృహంలో కన్నుమూశారు. విలక్షణ రచయిత్రిగా పేరు తెచ్చుకున్న సుధాదేవి కథలు, కవిత్వాలు ఎంతోమంది సాహితీ విమర్శకులను కూడా మెప్పించాయి.కేవలం రచయిత్రిగానే కాకుండా వంశీ సంస్థకు అధ్యక్షురాలిగా బాధ్యలు నిర్వహిస్తూ సాహిత్య లోకానికి, సమాజానికి ఎనలేని సేవలందించారు. సుధాదేవి మరణం తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటుగా అభిప్రాయపడుతున్నారు సాహితీ ప్రేమికులు.



# సున్నం చెరువు ప్రాంత నివాసితులతో హైడ్రా సమావేశం

* **ఆంజనేయ గుడితో పాటు.. చిల్లా తరలింపునకు అంగీకారం**

హైదరాబాద్, నవంబర్ 23 (భారత శక్తి): మాదాపూర్, బోరబండ సరిహద్దుల్లోని సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్న ఆంజనేయ గుడితో పాటు.. ముస్లిం మతస్థుల ప్రార్థనా స్థలం చిల్లా తరలింపునకు అంగీకారం కుదిరింది. సున్నం చెరువు పరిసర ప్రాంత ప్రజలతో శనివారం హైడ్రా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు పక్షాలకు చెందిన వారు ఇందుకు సమ్మతి వ్యక్తం చేశారు. హైడ్రా మొదటి విడతలో పునరుద్ధరిస్తున్న ఆరు చెరువుల్లో సున్నం చెరువు కూడా ఉందనే విషయం అందరికీ విదితమే. అయితే ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో చిన్న ఆంజనేయగుడితో పాటు.. ఆ సమీపంలోనే ముస్లింల చిల్లా కూడా ఉంది. ఇవి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్నందున వీటిని చెరువు గట్టువైపు తరలించాలని హైడ్రా భావించింది. వీటి తరలింపునకు సంబంధించిన అంశం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశం అయ్యింది. ఈ నేపథ్యంలో ఇరు పక్షాలకు చెందిన స్థానికులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైడ్రా కార్యాలయంలో చర్చించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను వివరించారు. ఆంజనేయ విగ్రహంతో పాటు, చిల్లాను చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో కాకుండా.. చెరువు గట్టు వైపు తరలించే విషయమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.





## హిట్ అండ్ రన్ కేసు లలో పరిహారము చెల్లింపు అంశాలపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్"

కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 23: డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప సూచనల మేరకు సెక్రటరీకం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "హిట్ అండ్ రన్ కేసుల లో పరిహారము చెల్లింపు మొదలగు అంశాలపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్" వర్చువల్ పద్ధతిలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టండని కేసుల వివరాలు మరియు కాంపెన్సేషన్ మొదల అంశాలపై చర్చించడం జరిగినది, తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప మరియు రాయచోటి సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, కడప మరియు రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధుల పై రివ్యూ మీటింగ్"

కడప, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 23: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్‌కంజిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీకం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను చర్చించారు, తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లు శ్రీమతి ఎమ్.శాంత, ఎం.వినయ్ కుమార్, శ్రీమతి ఎం.చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పి.మనోహర్, శ్రీమతి ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఎస్.రవితేజ, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## గాంధీ ఆసుపత్రి వద్ద 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ ఉచిత అన్నదానం!

హైదరాబాద్, నవంబర్ 23 (భారత శక్తి): పేదరికం, ఆకలితో అల్లాడుతున్న వారికి, ఆసుపత్రిలో రోగులకు సహాయకులుగా వచ్చిన వారికి అండగా నిలుస్తూ 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్,అమ్మ హెల్పింగ్ హాండ్స్ వారు విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఆదివారం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రి వద్ద ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి వద్దకు వచ్చిన దాదాపు 300 మందికి పైగా పేదలకు, రోగుల సహాయకులకు కడుపునిండా భోజనం అందించారు.ప్రతి ఆదివారం హైదరాబాద్‌లోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిరాటంకంగా ఈ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పేదలు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ఈ సేవలను కొనసాగిస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ తెలిపారు. ఈ నిరంతర సేవ కార్యక్రమంలో వాలంటీర్లుగా పాల్గొనాలనుకునే వారు లేదా ఈ సేవలకు సహకరించాలనుకునే వారు తమను సంప్రదించవచ్చని 'రెడీ టు సర్వ్' నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమం లో సతీష్ గౌడ్, లక్ష్మణ్ చారి, ఘూట్కెసార్ సైదులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అందరిని ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి అనే మార్గాన్ని అనుసరించాలి

: **జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**


* **ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు**



వైఎస్ఆర్ కడప జిల్లా,నవంబర్ 23(భారత శక్తి): అందరిని ప్రేమించాలి... అందరికీ సేవ చేయాలి అనే మార్గాన్ని అనుసరించేలా శ్రీ సత్యసాయి బాబా ప్రేరణ ఇచ్చారని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...మానవాళికి సేవ చేయడమే భగవంతుని సేవ' అనే నమ్మకాన్ని సత్యసాయి బాబా ప్రచారం చేశారని అన్నారు. ఆయన ఆధ్యాత్మికతను నిస్వార్థ సేవను, వ్యక్తిగత పరివర్తనను అలవర్చుకోవాలని బోధించారన్నారు. సాయిబాబా లక్షలాది మంది సేవా మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపించారని అన్నారు. అనేక దేశాల్లోనూ ఆయన భక్తులు ప్రజలకు నిస్వార్థ సేవ అందిస్తున్నారన్నారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా సత్య సాయి బాబా జయంతి ఉద్యమాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. 1950 ఆశ్రమం స్థాపించినప్పుడు అనంతపురం జిల్లా వెనుకబడిన కరువు జిల్లాగా ఉండేదనీ ఆశ్రమం స్థాపించిన తర్వాత ఆ ప్రాంత ప్రజలకు వైద్యం విద్య త్రాగునీరును ఆశ్రమం ద్వారా అందించడం జరిగిందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను ఒక రూపాయి ఖర్చు లేకుండా అందించడం జరుగుతుందన్నారు. ఉన్నత స్థాయి వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. 200809 సంవత్సరంలో హైదరాబాద్ నుంచి స్నేహితులతో కలిసి ఆయన దర్శనానికి వెళ్ళామని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ఆయన సత్యసాయిబాబా సంస్థ ను ఏర్పాటుచేసి ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.సత్య సాయి బాబా సంస్థ ఎలాంటి లాభా పేక్ష లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అందించే వ్యాలెంటరీ వ్యవస్థను అందించడం జరిగిందన్నారు. ఆయన అందించిన వాలెంటరీ వ్యవస్థ రాష్ట్రంలో జరిగే పుష్కరాలు వంటి కార్యక్రమాలలో ప్రజలకు అనేక రకాలుగా సేవలందించడం జరుగుతోందన్నారు. ఆయన అందించిన లవ్ ఆల్ సర్వ్ ఆల్ నినాదాన్ని ఆధ్యాత్మిక భావాలను అనుసరించాలనీ కోరారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....శ్రీ సత్య సాయిబాబా దేవుడు బయటి లేదని మనలో నే ఉన్నారన్నారన్నారు. ఆయన అనుసరించిన సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఆయన స్థాపించిన ట్రస్టు ద్వారా అందించిన విద్య, త్రాగు నీటి, వైద్య సేవలు ఎనలేవని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధించిన మార్గాలను అనుసరించి మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించార. ఈ కార్యక్రమంలో ఎస్డిసి వెంకటపతి,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్, కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సి సివిల్స్ కోచింగ్


* **దరఖాస్తు కి ఆఖరు తేది 26.11.2025**
* **నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**
* **అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, IAS వి.ప్రసన్న వెంకటేష్**




అమరావతి, నవంబర్ 23(భారత శక్తి) : ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

## దారుణ రోడ్డు ప్రమాదం... ఇద్దరు స్నేహితుల దుర్మరణం

ఎల్బీనగర్, నవంబర్ 23 (భారత శక్తి): సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ సమీపంలో, పిల్లర్ నంబర్ 1618 వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.కొత్తపేట పరిధిలోని మోహన్ నగర్, టెలిఫోన్ కాలనీ ప్రాంతాలకు చెందిన ఇద్దరు స్నేహితులు మధు, హరీష్ ఇద్దరు కలిసి బైక్‌పై అతివేగంతో ప్రయాణిస్తుండగా వాహనం నియంత్రణ కోల్పోయి మెట్రో పిల్లర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద ఘటన సమాచారం అందుకున్న సరూర్ నగర్ పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది.ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు స్థానిక ప్రాంతంలోని సీసీ కెమెరాల్లో నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే అతివేగమే ఇద్దరి యువకుల మరణానికి ప్రధాన కారణమని పోలీసులు స్పష్టం చేశారు.



## హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్ రెడ్డిని కలసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

ఎల్బీ నగర్, నవంబర్ 23 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండటం వల్ల అనేక కాలనీల్లో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం రోజున జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని వారి కార్యాలయంలో కలిసి, భూగర్భ డ్రైనేజ్ సదుపాయం లేక కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సెప్టిక్ ట్యాంక్‌లో బతుకమ్మ పండుగ సమయంలో ఓ వ్యక్తి పడి మరణించిన దుర్ఘటనను వివరించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా,హయత్ నగర్ డివిజన్‌లోని వివిధ కాలనీలలో భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్స్ నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కార్పొరేటర్ మేనేజింగ్ డైరెక్టర్ ని అభ్యర్థించారు.



# జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

: టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు

* బోనకల్ ప్రెస్ క్లబ్ లో టి. డబ్ల్యూ. జె. ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

భారత శక్తి బ్యూరో, ఖమ్మం, నవంబర్ 23 : జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని, ప్రతి జర్నలిస్టుకి టీ డబ్ల్యూ జె ఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.10 మంది జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాన్ని అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి అధ్యక్షతన జరిగిన సభలో మిగతా జర్నలిస్టులకు కూడా స్థానిక నాయకులు సభ్యత్వం అందించాలని పల్లా కొండలరావు కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరూ తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు యంగల అమరయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, ఉపాధ్యక్షుడు మంద సత్యానందం, కార్యదర్శి యంగల గౌతం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బడే, సభ్యులు బాజీ షరీఫ్, కొణతాలపల్లి నాగేశ్వరరావు, తగరం రమేష్,ఎస్.కె మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.






## పోలీసు కార్యాలయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

* సిబ్బందితో కలిసి ఘననివాళులు అర్పించిన డిఎస్పీ సత్యయ్య గౌడ్


సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, నవంబర్ 23: సత్యసాయి బాబా శత జయంతి పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ రామారావ్, సిబ్బంది పూలమాల వేసి, ఘననివాళులు అర్పించారు. సత్యసాయి బాబా సేవా భావం, సానుభూతి, మానవతా విలువలను స్మరించుకుంటూ జరిగిన ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ రామారావ్, కార్యాలయ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

: టి.ఆర్. టి.ఎఫ్.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దర్శనం దేవేందర్,



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 23 (భారత శక్తి): ప్రస్తుతం ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి. ఆర్. టి.ఎఫ్ ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా టి.ఆర్.టి.ఎఫ్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు, సర్వీస్ లో కొనసాగాలన్న, ప్రమోషన్ పొందాలన్నా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని, గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషనలలో సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని, 20 మరియు 30 సంవత్సరముల సర్వీస్ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం సమంజసం కాదని, వెంటనే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్( ఎన్.సి.టి. ఈ ) నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రశాంత్, తాళ్ల చిన్నయ్య, నవీన్ కుమార్, రేగుంట నరసయ్య, మస్కూరి భీమేష్ మొదలగువారు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 23 : సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ జె ఆర్ ఆర్ పంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆశీర్వదించారు.మాజీ సొసైటీ డైరక్టర్ శివరాజ్ కూతురు మాధురి, కృష్ణ యాదవ్ వివాహ వేడుకలో ఎమ్మెల్యే ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వారికి సుఖసమృద్ధులతో కూడిన దాంపత్య జీవితం కలిగించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కొండాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్, మాజీ జడ్పీటీసీ పాండు రంగం, కొత్త కాపు శ్రీధర్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఎర్రోళ్ల రవి, కృష్ణ, అరుణ్, ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ జలందర్, రాములు తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

: టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

* ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

* మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 23: మాట ఇస్తే, ఆ మాట తప్పకుండా నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ తత్వమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహతో కలిసి ఆమె పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ ఇల్లు బాగుపడుతుంది. ఆ దేశం అన్ని విధాలుగా ఎదుగుతుందని కాంగ్రెస్ పార్టీ నమ్ముతోంది. అందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కలిసి సంక్షేమ పథకాలు అన్నింటిలోనూ మహిళలనే లబ్ధిదారులుగా చేరుస్తున్నారని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. తెలంగాణలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇందిరమ్మ చీరలు కొందరికే పంపిణీ చేస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు సరికావన్నారు. ప్రతి మహిళకు చీర అందిస్తామన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యమని నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మహిళలు తమ రాజకీయ చైతన్యం చాటాలన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలన్నారు.తాను టీజీఐఐసీ చైర్ పర్సన్ గా వున్నానని, పది నుంచి 15 మంది మహిళలు కలిసి పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పరిశ్రమల స్థాపనతో మహిళలు ఈ రంగంలోనూ రాణించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ ఛైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి

: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, భారత శక్తి ప్రతినిధి, నవంబర్ 23 : క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేది క్రీడలేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. పటాన్చెరువు నియోజకవర్గంలోని భానూరు లో ఆర్.కె క్లబ్ వారు నిర్వహించిన ఓపెన్ టు ఆల్ అండర్ 14 బాలికల క్రీడా విభాగంలో గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన స్పార్టెన్స్ టీమ్ మొదటి బహుమతి గెలుచుకుంది.మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు, కోచ్‌లు సంపత్, మల్లేష్‌లతో కలిసి గుమ్మడిదలలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,క్రీడలు యువతలో క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రతిభ వెలుగులోకి రావడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. యువత క్రీడలు, చదువుల్లో రాణించేందుకు సిజిఆర్ ట్రస్ట్ తరపున అన్ని విధాల సహాయం అందిస్తామని గోవర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మగారిసదానంద రెడ్డి, కొత్తపల్లిమల్లేష్ గౌడ్, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై నిర్మల్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

* రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగే తారక మంత్రం

* డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు తగ్గుతాయి : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 23 (భారత శక్తి): రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం అత్యవసరమని భావించిన నిర్మల్ జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారం ఈరోజు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను పాటించడం వలన మనల్ని మనం కాపాడుకోవడం తో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించ వచ్చు అని పోలీసులు స్పష్టం చేశారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఒకవేళ అలా నడిపితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రాంగ్ రూట్ లో వస్తున్న వాహనాలను ముందుగానే గుర్తించాలన్నారు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేసే డ్రైవర్లను దూరం నుంచి గుర్తించి, వారితో సురక్షిత దూరం పాటించాలి అని తెలియ జేశారు.రోడ్డుపక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరచే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముందున్న వాహనం అకస్మికంగా బ్రేక్ వేస్తే ఢీకొనే ప్రమాదం ఉన్నందున తగినంత దూరం పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాలకు ముప్పే కాకుండా, కఠిన చర్యలు తప్పవని, ఇలా చేసిన వారిపై కోర్టు ద్వారా చట్ట పరమైన శిక్షలు విధించి జరిమానాలు విధించ బడుతాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన కల్పించారు.

# డోరేమాన్... ఛోటాభీమ్... కార్టూన్లన్నీ బ్రేస్‌లెట్‌పై!

ఈ డిజిటల్ యుగంలో కార్టూన్లని చూడనీ, ఇష్టపడనీ పిల్లలు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! నెలల వయసు నుంచే డోరేమాన్, షిన్-చాన్, ఛోటాభీమ్, మోటూ పత్లూ, కోకోమెలన్ వంటి వీడియోలను తెగ చూస్తుంటారు. అందులోని క్యారెక్టర్లను చూస్తూ కేరింతలు కొడతారు. అందుకే, వారికి సంతోషాన్నిచ్చే ఆ కార్టూన్ల బొమ్మలను ఊయలకూ వేలాడదీస్తున్నారు అమ్మానాన్నలు. ఈ బొమ్మలను చేతికిచ్చి ఆడుకునేలా చేస్తున్నారు. పిల్లల్ని ఇంకా ఆకర్షించాలని, బ్రేస్‌లెట్లపైనా ఈ కార్టున్లనీ తీర్చిదిద్దుతున్నారు తయారీదారులు. వీటితో పాటు నక్షత్రాలు, సూర్య-చంద్రులు, పువ్వులు, ఆకులు, స్మైలీలు, ఏనుగులు, ఎలుగుబంట్లు... ఇలా ఎన్నెన్నో ఆకృతులు పసిపిల్లల చేతులపై అందంగా అమరిపోతున్నాయి. మరి ఇంకెందుకు ఆలస్యం... బుజ్జాయిల కలల ప్రపంచాన్ని వాళ్లకి బహుమతిగా ఇచ్చేయండి. వీటిని చూసుకుంటూ ఎంత మురిసిపోతారో గడుగ్గాయులు!











# పీసీఓఎస్ ఉన్నా.. బరువు అదుపులో ఇలా!

**పీసీఓఎస్.. ఒకసారి వచ్చిందంటే దీర్ఘకాలం పాటు వేధించే ఈ సమస్య.. ఎన్నో అనారోగ్యాల్ని వెంటబెట్టుకొస్తుంది. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత తలెత్తి బరువు పెరగడం కూడా ఇందులో ఒకటి. అయితే పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారిలో కొందరు ఇలా పెరిగిన బరువును తగ్గించుకోలేమన్న భావనలో ఉంటారు. నిజానికి ఇది పూర్తిగా అపోహేనని, పీసీఓఎస్ ఉన్నా.. చక్కటి ఆహార నియమాలు, జీవనశైలి మార్పులతో బరువు తగ్గచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..**



ఇన్సులిన్ హార్మోన్ మన శరీరంలో కొవ్వు నిల్వలు పేరుకుపోయి బరువు పెరిగేలా చేస్తుంది. పీసీఓఎస్ ఉన్న వారిలో ఈ హార్మోన్ నియంత్రణలో ఉండదు. తద్వారా పెరిగే గ్లూకోజ్ స్థాయులకు శరీరం సరిగ్గా స్పందించదు. ఇది జీవక్రియల పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతో క్రమంగా బరువు పెరుగుతాం. అయితే రోజువారీ ఆహారంలో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవడం వల్ల ఇలా పెరిగిన బరువును తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

**పులియబెట్టిన పదార్థాలు**

పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీవక్రియల పనితీరును మెరుగుపరిచి తద్వారా బరువు అదుపులో ఉంచేందుకు సహకరిస్తుంది. అయితే ఇది పీసీఓఎస్ లేని వారి కంటే ఉన్న వారిలో తక్కువగా ఉంటుందని ఓ అధ్యయనంలో తేలింది. ఫలితంగానే పీసీఓఎస్ ఉన్న వారు బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. అందుకే పొట్టలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసుకోవాలంటే పులియబెట్టిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు. ఈ క్రమంలో పెరుగు, ఇడ్లీ, దోసె.. వంటివి మేలు చేస్తాయంటున్నారు.

**ఫైబర్ ఎక్కువగా..!**

ఫైబర్ అధికంగా ఉండే పదార్థాల్ని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందంటున్నారు. అందుకే ఫైబర్ అధికంగా ఉండే బీన్స్, బెర్రీస్, అవకాడో, బ్రకలీ, తృణధాన్యాలు, యాపిల్స్, ఎండు ఫలాలు.. వంటివి తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



**కొవ్వులూ మంచివేనట!**

కొవ్వులంటేనే బరువు పెరిగిపోతామన్న భావన చాలామందిలో ఉంటుంది. అయితే ఇవే కొవ్వులు బరువు తగ్గించడంలోనూ సహకరిస్తాయంటున్నారు నిపుణులు. అది కూడా మంచి కొవ్వులు మాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. అవకాడో, ఆలివ్ నూనె, కొబ్బరి నూనె, నట్స్.. వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. తద్వారా ఆకలేయదు. బరువు తగ్గడానికి ఇదీ ఓ మార్గమే. అయితే వీటిని మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ఇవి కూడా!**

* గుడ్లు, నట్స్, పాలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు.. వంటి ప్రొటీన్లు అధికంగా ఉండే పదార్థాల్ని రోజూ తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం ఆకలేయకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా క్రమంగా బరువు తగ్గచ్చు.
* వ్యాయామం.. అందులోనూ బరువులెత్తే వర్కవుట్లు వారానికి మూడు రోజుల పాటు క్రమంగా చేయడం వల్ల బరువు తగ్గడంతో పాటు నడుం చుట్టూ పేరుకుపోయిన కొవ్వులు కూడా కరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

వీటితో పాటు 68 గంటల పాటు సుఖ నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగాధ్యానం.. వంటివీ పీసీఓఎస్ ఉన్న మహిళల్లో బరువు తగ్గించడానికి దోహదం చేస్తాయి. అలాగే మరీ అత్యవసరమైతే నిపుణుల సలహా మేరకు ఆయా సప్లిమెంట్లు తీసుకుని కూడా బరువును అదుపులోకి తెచ్చుకోవచ్చు.



## హార్మోన్లను సమతుల్యం చేసే కొబ్బరి!

కొబ్బరి... అందరికీ అందుబాటులో ఉండే పోషఖాల ఖజానా. దీన్ని పచ్చిగా తిన్నా, పాలలా ఉపయోగించినా బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం. అవేంటో తెలుసుకుందామా!


పొటాషియం, ఐరన్, విటమిన్ సి, ఈతో పాటు ఎన్నో ఖనిజాలు కొబ్బరిలో మెండుగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్స్ తక్కువగానూ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగానూ ఉంటాయి. ముఖ్యంగా ఆరోగ్యకరమైన కొవ్వులు ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ హార్మోన్లను సమతుల్యం చేస్తాయి. నెలసరి ఇబ్బందులను నియంత్రిస్తాయి.

కొబ్బరిలోని మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్లు శక్తిమంతమైన యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా ఇది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అంతేకాదు, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ వ్యాధినిరోధకశక్తిని బలోపేతం చేస్తాయి. లారిక్ యాసిడ్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్ గుణాలు వివిధ రకాల వ్యాధులతో పోరాడే శక్తిని శరీరానికి ఇస్తాయి. రక్తహీనతతో బాధపడేవారు రోజూ కాస్త కొబ్బరి తిన్నా, కొబ్బరిపాల రూపంలో తీసుకున్నా సమస్య దూరమవుతుంది. అలానే తగినంత కాల్షియం అందించి ఎముకబలాన్నీ పెంచుతుంది. ఎప్పుడైనా కండరాలు పట్టేసినట్లు అనిపించినా, నొప్పిగా అనిపించినా కొబ్బరితో తయారు చేసిన ఆహారమేదైనా తీసుకోండి. దీనివల్ల శరీరానికి తగినంత మెగ్నీషియం అందుతుంది. కండరాలకు తగినంత విశ్రాంతి దొరికి నొప్పుల నుంచి కాస్త ఉపశమనం కలుగుతుంది.



# భారతీయ సంగీత వైభవానికి ప్రతీకగా భావిస్తున్నా.. మాజీ ఉపరాష్ట్రపతి

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతిని పురస్కరించుకొని చెన్నైలోని ముత్తు వెంకట సుబ్బారావు కన్సర్ట్ హాల్లో "శిష్య కులం" సంస్థ నిర్వహించిన సాయి శిష్య సహస్ర భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి స్మారక సంగీత సమర్పణ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం.. అని తెలిపారు. కర్ణాటక, హిందుస్థానీ, భజన, చిత్ర సంగీత సంప్రదాయాల్లో ప్రముఖ కళాకారులు ఒకే వేదికపై కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. ఆరు సంవత్సరాల పిల్లల నుంచి అరవై ఏళ్ల వయస్సు వరకు ఉన్న 200 మంది బహుళ తరాల విద్యార్థులతో కూడిన సమూహ గాయక బృందం తమ సంగీతంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని






పంచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారతీయ కళా సంస్కృతిని ఆధునిక రూపంలో పునరావిష్కరిస్తున్న "శిష్యకులం" సంస్థకు అభినందనలు తెలియజేశారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేళ.. "సాయి శిష్య సహస్ర సమర్పణ" కార్యక్రమం బాబాకు ఘనమైన నివాళి గానే గాక, భారతీయ సంగీత వైభవానికి ప్రతీకగా భావిస్తున్నట్లు ట్వీట్‌లో ఫోటోలు షేర్ చేశారు.



## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. ఏపీలోని పలు జిల్లాలకు వర్ష సూచన

అమరావతి: దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ రేపటికి ఆగ్నేయ బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

## సత్యసాయి లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు

**: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**

పుట్టపర్తి: సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. ''సత్యసాయి సేవామార్గానికి ప్రతిరూపంగా నిలిచారు. పేదలకు నిస్వార్థ సేవలు అందించారు. మానవ సేవే మాధవ



సేవ అని నమ్మి ఆచరించారు. ఆయన ప్రపంచమంతా ప్రేమను పంచారు. లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు. తన సేవల ద్వారా ఎంతో మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించి పేదలకు వైద్యమందించారు. తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారు. దేశవిదేశాల్లో సత్యసాయి సిద్ధాంతాలు అమలవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సత్యసాయి ట్రస్టు సేవలందిస్తోంది. దీనికి లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు'' అని ఉపరాష్ట్రపతి అన్నారు.

## బాలుడిని కాపాడబోయి.. జంఝావతి రబ్బర్ డ్యామ్‌లో ముగ్గురు గల్లంతు

కొమరాడ: పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం జంఝావతి రబ్బరు డ్యామ్‌లో పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. శివిని గ్రామానికి చెందిన శరత్, గోవింద్‌నాయుడు, ప్రదీప్ తమ బంధువులతో కలిసి రబ్బర్ డ్యామ్‌లో ఈతకు వెళ్లారు. డ్యామ్‌లో ఓ బాలుడు పడిపోతుండగా.. అతడిని రక్షించేందుకు వెళ్లి ఈ ముగ్గురూ గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా రైవాడ రిజర్వాయర్ వద్ద పడవ బోల్తా పడి ముగ్గురు గల్లంతయ్యారు. అందులో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు గజఈతగాళ్ల సాయంతో గాలింపు చేపట్టారు.





## పత్తి రైతుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం..

**: కేంద్ర మంత్రి పెమ్మసాని**

తాడికొండ: గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ పరిధిలోని మేడి కొండూరు, గుండ్లపాలెంలలో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. అభిప్రాయాలకు, రాజకీయాలకు దూరంగా ఆలోచించి, మంచినాయకులను గెలిపించుకుంటే ఎలా అభివృద్ధి సాధించవచ్చో చెప్పేందుకు ఈ గ్రామమే ఓ ఉదాహరణ అని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. పత్తిరైతుల సమస్యలు తెలుసుకుంటున్నామని, వీటికి కచ్చితంగా సరైన పరిష్కారం చూపిస్తామని అన్నారు. కౌలు రైతులు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుందని చెప్పారు. కౌలు రైతులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వైకాపా హయాంలో ఒక్క పరిశ్రమ కూడా ఏపీవైపు కన్నెత్తి చూడలేదని, ఇప్పుడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఏపీకి వందలాది పరిశ్రమలు, రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

## మరో గుడ్ న్యూస్.. 28న బ్యాంక్ భవనాలకు శంకుస్థాపన

మరో కీలక ఘట్టానికి అమరావతి వేదిక కాబోతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ రాజధాని అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ఒక్కొక్కటిగా పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఇటీవలే సీఆర్డీఏ భవన కార్యకలాపాలను ప్రారంభించారు. తాజాగా మరో ప్రతిష్ఠాత్మక భవనాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే సంస్థలకు భూములు సైతం కేటాయించారు. అలాగే ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. ఇప్పటికే వివిధ బ్యాంకులకు CRDA భూకేటాయింపులు జరిపింది. ఈ నేపథ్యంలో అమరావతిలో బ్యాంకు భవనాల ఏర్పాటుకు కృషి చేశారు. ఇందులో భాగంగా ఈ




నెల 28న అమరావతిలో బ్యాంకు భవనాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ చేతులమీదుగా ప్రారంభించనున్నారు. అనంతరం CRDA ప్రధాన కార్యాలయం దగ్గర జరిగే సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఆమె హాజరుకాకున్నారు. ప్రజలనుద్దేశించి అమరావతి అభివృద్ధిపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించనున్నారు.



## అనంతపురంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుచరుడి హల్‌చల్

అనంతపురం: వైకాపా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు మూడేళ్లుగా బెదిరింపులకు పాల్పడుతూ దాడి చేశారని బాధితురాలు అనంతపురం పోలీసులను ఆశ్రయించారు. వైకాపా నేత సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, రాఘవేంద్రరెడ్డి, బాధితురాలు శ్రీలత నాలుగేళ్ల క్రితం ఆసుపత్రి భవనాన్ని లీజుకు తీసుకున్నారు. ఆసుపత్రి పూర్తయిన తర్వాత మొత్తం తనకే అప్పగించాలని సత్యనారాయణరెడ్డి బెదిరింపులకు దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. 3 రోజుల్లో ఆసుపత్రి ప్రారంభించాల్సి ఉండగా.. సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి ఆసుపత్రిలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారని ఆరోపించారు. ఫర్నిచర్ మొత్తం ధ్వంసం చేశారని, ఆర్థికంగా తీవ్ర నష్టం జరిగిందని బాధితురాలు శ్రీలత వాపోయారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.



## అమెరికా వీసా రాకపోవడంతో మనస్తాపం.. యువ వైద్యురాలి ఆత్మహత్య

హైదరాబాద్: గుంటూరుకు చెందిన డాక్టర్ రోహిణి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏడాది నుంచి ఆమె అమెరికా వీసా కోసం ఎదురు చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జే1 వీసా రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన డాక్టర్ రోహిణి హైదరాబాద్‌లోని నివాసంలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలన్న ఆశయంతో కష్టపడి చదివిన రోహిణి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె మృతదేహాన్ని గుంటూరుకు తరలించారు.

## నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం..?

నెల్లూరు: నెల్లూరు నగర మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం కనిపిస్తోంది. మేయర్ తీరుపై మంత్రి నారాయణకు 40 మంది కార్పొరేటర్లు ఫిర్యాదు చేశారు. మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. వారి అవినీతి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోయారు. కొత్త మేయర్ కావాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్లతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి ఏకీభవించారు. తెదేపా త్వరలోనే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉన్నట్లు




తెలుస్తోంది. ఫోర్జరీ సంతకాల కేసులో ఇటీవల మేయర్ భర్త జయవర్ధన్ జైలుకెళ్లి వచ్చిన సంగతి తెలిసిందే.

# పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి.. హాజరైన ఉపరాష్ట్రపతి, తెలుగు రాష్ట్రాల సీఎంలు

పుట్టపర్తి: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు





ప్రముఖులు హాజరయ్యారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.



## రైలు ఢీకొని 90 గొర్రెలు మృతి

కామారెడ్డి: కామారెడ్డి శివారులో రైలు ఢీకొని 90 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలు పట్టాలు దాటుతుండగా వేగంగా వచ్చిన రైలు వాటిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గొర్రెల కాపరి సురేశ్ (40) వాగులో పడి గల్లంతయ్యాడు.

## బీసీల బతుకులతో చెలగాటం
# కాంగ్రెస్‌పై తలసాని సంచలన ఆరోపణలు

తమ బతుకులతో కాంగ్రెస్ పార్టీ చెలగాటం ఆడుతున్నదని.. ఎట్టిపరిస్థితుల్లోనూ విడిచిపెట్టేది లేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు ఎగ్గొట్టాలని చూస్తున్నారని.. ప్రభుత్వంలో వణుకు పుట్టిస్తామని అన్నారు. ఈ నెల 29న తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ కార్యకమాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారని.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ గెలిస్తే ఆరు నెలల్లోగా ఆ హామీని అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సంవత్సరం తర్వాత కులగణన అని భారీ మోసానికి తెరలేపారని.. కులగణన ఎక్కడా సక్రమంగా జరిగిన దాఖలాలు లేవని అన్నారు. సీఎం 62,000 మంది లెక్క తేలలేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని.. మళ్లీ కులగణన చేసినా తప్పుడు లెక్కలతో సరిపెట్టారని ఆరోపించారు. ఆదరాబాదరాగా జీవోలు తీశారని. అది చెల్లదని తాము వ్యతిరేకిస్తున్నా మళ్లీ ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**జిల్లాల్లో ధర్నాలు**

నేడు తెలంగాణ భవన్‌లో నిర్వహించే బీసీ నాయకుల సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు సైతం హాజరవుతారని తలసాని వెల్లడించారు. బీసీ లీడర్లంతా కలిసి సీరియస్‌గా చర్చించబోతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో జిల్లాలలోనూ ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్, జస్టిస్ ఈశ్వరయ్య సైతం పాల్గొంటారని.. అందరిని కలుపుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. 70 ఏళ్ల తర్వాత కూడా తమ హక్కులు తమకు రాకపోతే భిక్షం ఎత్తుకోవాలా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. బీసీ కులాలకు రిజర్వేషన్లు రాకుండా కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ శాసనసభ్యులు, శాసనమండలి



సభ్యులు బీసీ రిజర్వేషన్ల పెంపుపై మద్దతు తెలిపితే ఏం పొడిచావు రేవంత్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఎగ్గొట్టే కుట్ర రేవంత్‌రెడ్డి చేస్తున్నారని.. వెంటనే బీసీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత్రి
# తెన్నేటి సుధాదేవి కన్నుమూత

హైదరాబాద్: వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి, ప్రముఖ రచయిత్రి తెన్నేటి సుధాదేవి రామరాజు (73) ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని స్వగృహంలో కన్నుమూశారు. సుధాదేవి విలక్షణ రచయిత్రి. ఆమె కలం నుంచి జాలువారిన ఎన్నో కథలు, కవితలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. కేవలం రచయిత్రిగానే కాక వంశీ సంస్థకు అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ.. సాహిత్య లోకానికి, సమాజానికి ఎనలేని సేవలందించారు.



# ఏబీపీ సమ్మిట్‌కు కేటీఆర్




ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించనున్న ప్రతిష్టాత్మక సదరన్ రైజింగ్ సమ్మిట్ 2025లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్నారు. ఈ సదస్సు ఈ నెల 25న చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ వేదికపై జరిగే చర్చా కార్యక్రమంలో పాల్గొని.. దక్షిణ భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక పరిణామాలపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. 'సదరన్ రైజింగ్ సమ్మిట్' మూడో ఎడిషన్ ఈసారి 'భవిష్యత్తుకు సిద్ధం: ఆవిష్కరణ, పరివర్తన, స్ఫూర్తి' అనే ఇతివృత్తంతో జరగనుంది. ఆర్థిక వృద్ధి, ఆరోగ్యం, విద్య, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలలో దక్షిణ రాష్ట్రాలు ఈ విధంగా ముందుకు సాగుతున్నాయో అంశంపై చర్చించడానికి ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమలు, పౌర సమాజానికి చెందిన ప్రముఖులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తీసుకురానుంది. అలాగే.. తెలంగాణ సాధించిన ప్రగతి, భారతదేశ వృద్ధిలో దక్షిణ రాష్ట్రాల పాత్ర, అలాగే తయారీ, ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణల ఆధారిత రంగాలలో వస్తున్న కొత్త అవకాశాలపై కేటీఆర్ తన అభిప్రాయాలను పంచుకోనున్నారు.

# నత్తనడకన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం

**: మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్: టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం నత్తనడకన సాగుతోందని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నెలరోజుల్లో సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికి నెల రోజులు దాటినా అక్కడ వైద్య సేవలు ప్రారంభం కాలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంపై ప్రభుత్వం గొప్పలు చెప్పిందని హరీశ్ రావు విమర్శించారు. రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించే డేట్లు, డెడ్ లైన్లు సర్కారు మారుస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ .. ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల




మీద లేదన్నారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా సాగుతున్నాయని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పూర్తయితే.. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి పనులను పూర్తిచేయటం లేదని విమర్శించారు.

# తెలంగాణలో ప్రతి మహిళకు సారే..
## మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు

తెలంగాణ వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి మహిళకు సారే పంపుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా సంఘాల వారు ప్రతి ఇంటికి వెళ్ళి మహిళకు బొట్టు పెట్టి సారే అందించాలని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని



తెలిపారు. సోదరుడు లాగా మీ అందరికీ అండగా ఉంటా.. భవిష్యత్తులో మీరు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం మహిళలకు బొట్టు పెట్టి సారే అందించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, ఆర్డీవో రామ్మూర్తి, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు

**: సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని సూచించిన సీఎం.. సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశముందని, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. పాస్‌లు లేకుండా ఎవరూ రావడానికి వీల్లేదని స్పష్టం చేసిన సీఎం.. సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదని తెలిపారు.

# బీసీలు ఏకతాటిపైకి వస్తే బీసీలకే రాజ్యాధికారం

రాబోయే రోజుల్లో రాజకీయాల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యం లభించబోతోందని, బీసీలు ఏకతాటి పైకి వస్తే రాజ్యాధికారం బీసీలకే దక్కే అవకాశం ఎంతో దూరంలో లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ ఫస్ట్ మేయర్, కాంగ్రెస్ నేత ధర్మపురి సంజయ్ నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో నిజామాబాద్ నగరంలో ఆదివారం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ ప్రెసిడెంట్, దివంగత ధర్మపురి శ్రీనివాస్ (డీఎస్) ను గుర్తు చేసుకున్నారు. ఆయన తన రాజకీయ గురువన్నారు. ఆయన నుండే తాను రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నానని డీఎస్ తో మహేశ్ కుమార్ గౌడ్ కు ఉన్న గురుశిష్యుల బంధానికి సంబంధించిన జ్ఞాపకాలను మహేశ్ ఈ సందర్భంగా నెమరేసుకున్నారు. తన రాజకీయ గురువు డీఎస్ చూపిన మార్గదర్శకత్వంలో తాను మొదలు పెట్టిన ప్రయాణమే తనని రోజు ఈ స్థానంలో నిలబెట్టిందని, ఆయన మార్గదర్శకత్వం తనకెప్పుడూ బలంగా పనిచేస్తుందన్నారు.

*** రానున్న రోజుల్లో బీసీలకు రాజ్యాధికారం..**




బీసీలు రాజకీయంగా ఎంతో ప్రగతిని సాధించారని, బీసీలకు రాజకీయాల్లో ఎనలేని అవకాశాలు రానున్నాయని మహేశ్ అన్నారు. బీసీలు సంఘటితంగా ఉంటే బీసీలకు రాజ్యాధికారం దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. రాజకీయాల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత దక్కాలని డి. శ్రీనివాస్ కలలు కనే వారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తోందని మహేశ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో బీసీలకు 17 డీసీసీ చీఫ్ పదవులు కట్టబెట్టినట్లు మహేశ్ గుర్తు చేశారు. డీసీసీ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకే 75 శాతం కేటాయించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

# సినిమా

# ఎవరూ వినలే



ఇటీవల ఒక వివాదం కారణంగా మానసికంగా కుంగిపోయిన నటి హేమ తాజాగా వీడియో సందేశాన్ని విడుదల చేసింది. ఆమె తల్లి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసింది. సోషల్ మీడియాలో వచ్చిన నెగెటివిటీయే తన తల్లి మరణానికి కారణం అని ఆరోపించింది. 'బెంగళూరు హైకోర్టు నాపై ఉన్న డ్రగ్స్ కేసు కొట్టేసింది. ఆ సంతోషకరమైన విషయాన్ని అమ్మతో షేర్ చేసుకున్నాను. నవంబర్ 3న తీర్పు వచ్చింది. కానీ, జడ్జిమెంట్ కాపీ చేతికొచ్చే వరకు దాన్ని చెప్పకూడదన్నారు. అందుకే మీతో షేర్ చేసుకోలేక పోయాను. ఈ లోపల అమ్మకు స్ట్రోక్ వచ్చి చనిపోయింది. ఆమె నా ధైర్యం, బలం' అని పేర్కొంది. సోషల్ మీడియాలో తనపై చేసిన దుష్ప్రచారం వల్లనే తన తల్లి కుంగిపోయినట్లు చెప్పింది. తన తల్లికి అప్పట్లో కూడా ఒంట్లో బాగోలేదని, ఫేక్ న్యూస్ ప్రచారం చేయవద్దని ఎంత చెప్పినా ఎవరూ వినలేదని ఆవేదన వ్యక్తం చేసింది. కేసు గెలిచిన తనకు ఇప్పుడు అమ్మను తెచ్చి ఇవ్వగలరా? అని ప్రశ్నించింది.




# బర్త్ డే ట్రీట్

యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. #ఎన్సీ24 పేరుతో రూపొందుతున్న ఈ మూవీ టైటిల్ ను అధికారికంగా ప్రకటించారు మేకర్స్. చైతూ బర్త్‌డే సందర్భంగా సినిమా పోస్టర్‌ను సూపర్ స్టార్ మహేశ్ బాబు రివీల్ చేశాడు. 'వృషకర్మ' టైటిల్ తో నాగచైతన్య యాంగ్రీ లుక్ లో ఉన్న పోస్టర్ ను సోషల్‌మీడియాలో విడుదల చేశాడు. చైతూకి బర్త్ డే విషెస్ చెబుతూ పోస్టర్ సాలిడ్ గా ఉందని మహేశ్ పేర్కొన్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్ గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరీ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీలో అద్భుతమైన విజువల్స్, ఉత్కంఠభరిత కథనం ఉండబోతోందని సమాచారం. 'కాంతారా' ఫేమ్ అజనీష్ బి లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తుండగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ రైటింగ్స్ కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా ఉంది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# రేట్స్ హైక్ ఉంటుందా?

సింహా, లెజెండ్, అఖండ వంటి బ్లాక్‌బస్టర్ మూవీస్‌తో బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోకు స్పెషల్ క్రేజ్ ఏర్పడింది. అదే జోష్‌లో వస్తున్న సీక్వెల్ అఖండ2 పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, సింగిల్స్, టీజర్లు ఇలా ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యాయి. తాజాగా రిలీజైన ట్రైలర్‌కు మాస్ రేంజ్‌లో రెస్పాన్స్ వచ్చింది. అఘోర అవతారంలో బాలయ్య కనబడిన ప్రతి ఫ్రేమ్‌కి ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోయారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, డైలాగులు అన్నీ సాలిడ్‌గా ఉన్నాయి. డిసెంబరు 5న వస్తున్న ఈ చిత్రం బాలయ్య కెరీర్‌లో తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో అంచనాలు మరింత పెరిగాయి. నైజాం ప్రాంతంలో దిల్‌రాజ్ ఈ మూవీని రిలీజ్ చేస్తున్నాడు. దీంతో తెలంగాణలో టికెట్ల రేట్లపై కొత్త చర్చ మొదలైంది. ఆయన ఇప్పుడు ఎఫ్‌డీసీ చైర్మన్‌గా ఉన్నందున ఈ మూవీ టికెట్ రేట్స్ హైక్ ఉంటుందా? ఉంటే ఎంత వరకు పెరుగుతాయి? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

# వాయు సేనలో.. విశిష్ట ఉద్యోగాలు

ప్రతి ఆరు నెలలకూ ఒకసారి ఏఎఫ్‌క్యాట్ ప్రకటన వెలువడుతోంది. అందువల్ల దీన్ని లక్ష్యం చేసుకున్నవారు నిబద్ధతతో శ్రమిస్తే విజయం సాధించగలరు. ఆన్‌లైన్ పరీక్షలో అర్హత సాధించినవారికి స్టేజ్ 1, స్టేజ్ 2 పరీక్షలు నిర్వహిస్తారు. పైలట్ ఉద్యోగానికి అదనంగా.. కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టం (సీపీఎస్ఎస్) లోనూ అర్హత పొందాలి. ఇవన్నీ దాటినవారికి, వైద్య పరీక్షలు నిర్వహించి, శిక్షణకు పిలుస్తారు. విభాగాన్ని బట్టి ఇది ఏడాది నుంచి 18 నెలలు ఉంటుంది. ఆ తర్వాత శాశ్వత, 14 ఏళ్ల తాత్కాలిక ప్రాతిపదికన విధుల్లోకి తీసుకుంటారు. ఇలా అవకాశం వచ్చినవారు సీటీసీ రూపంలో ఏడాదికి సుమారు రూ.18 లక్షల వేతనం అందుకోవచ్చు. తక్కువ వ్యవధుల్లోనే పదోన్నతులూ పొందుతారు.

పరీక్ష: ఆన్‌లైన్‌లో 300 మార్కులకు రెండు గంటల వ్యవధితో నిర్వహిస్తారు. వంద ప్రశ్నలు. సరైన జవాబుకు మూడు మార్కులు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. జనరల్ అవేర్‌నెస్, వెర్బల్ ఎబిలిటీ, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, మిలటరీ ఆప్టిట్యూడ్‌ల్లో ప్రశ్నలుంటాయి. న్యూమరికల్ ఎబిలిటీ ప్రశ్నలు పదో తరగతి స్థాయిని మించవు. మిగిలినవి సాధారణ డిగ్రీ స్థాయిలో ఉంటాయి. గ్రౌండ్ డ్యూటీలో టెక్నికల్ బ్రాంచ్ పోస్టులకు అదనంగా ఇంజినీరింగ్ నాలెడ్జ్ టెస్ట్ (ఈకేటీ) రాయాలి. వ్యవధి 45 నిమిషాలు. 50 ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకీ 3 చొప్పున వీటికి 150 మార్కులు.

**స్టేజ్ 1, 2 ఇలా...**

రాత పరీక్షలో ఉత్తీర్ణులను స్టేజ్ 1, 2 పరీక్షలకు పిలుస్తారు. వీటిని ఎయిర్ ఫోర్స్ సెలక్షన్ బోర్డు (ఏఎఫ్ఎస్‌బీ) నిర్వహిస్తుంది. స్టేజ్ 1 స్క్రీనింగ్ టెస్టు. ఇందులో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రాటింగ్ టెస్టు, పిక్చర్ పర్సెప్షన్ అండ్ డిస్కషన్ టెస్టు ఉంటాయి. అసైన్‌మెంట్లు, పజిల్స్ ద్వారా అభ్యర్థి మేధను పరీక్షిస్తారు. ఏదైనా చిత్రాన్ని చూపించి, విశ్లేషించమంటారు. స్టేజ్ 1లో అర్హత సాధించినవారే స్టేజ్ 2కి వెళ్తారు. స్టేజ్ 2లో సైకాలజిస్టు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం ఇండోర్, అవుట్ డోర్ ఇంటరాక్టివ్ గ్రూపు టెస్టులు ఉంటాయి. వీటి ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాన్ని గమనిస్తారు. ఆ తర్వాత ముఖాముఖి ఉంటుంది. ఈ దశలన్నీ దాటినవారికి వైద్య పరీక్షలు జరుపుతారు. అందులోనూ విజయవంతమైతే శిక్షణకు పిలుస్తారు.

**శిక్షణ..**

జనవరి, 2027 నుంచి మొదలవుతుంది. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ టెక్నికల్ విభాగాల్లో 74 వారాలు, గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ విభాగాలకు 52 వారాలు వైమానిక దళ శిక్షణ కేంద్రాల్లో కొనసాగుతుంది. ఫ్లయింగ్ బ్రాంచ్ వారికైతే ముందుగా ఆరు నెలలు ప్రాథమిక శిక్షణ ఉంటుంది. అనంతరం అభ్యర్థుల ప్రతిభ ప్రకారం.. ఫైటర్ పైలట్, ట్రాన్స్‌పోర్ట్ పైలట్, హెలికాప్టర్ పైలట్లుగా విడదీసి రెండు దశల్లో శిక్షణ నిర్వహిస్తారు. ఒక్కో దశలో 6 నెలలు చొప్పున దుండిగల్, హకీంపేట, బీదర్, ఎలహంకల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ సమయంలో నెలకు రూ.56,100 చొప్పున స్టైపెండ్ ఇస్తారు.



## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు. సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం) గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## ఏక్యూ ఖాన్ అణు నెట్‌వర్క్‌ను కూల్చిన 'మ్యాడ్ డాగ్'...

పాకిస్థాన్ అణు శాస్త్రవేత్త ఏక్యూ ఖాన్ నడిపిన ప్రపంచ అణు అక్రమ రవాణా సామ్రాజ్యాన్ని కూల్చివేయడంలో కీలకపాత్ర పోషించిన అమెరికా గూఢచార సంస్థ (సీఐఏ) మాజీ అధికారి జేమ్స్ లాలర్, తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో సంచలన విషయాలను బయటపెట్టారు. ఖాన్‌కు 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని ఎందుకు పేరు పెట్టాల్సి వచ్చిందో, తనకు 'మ్యాడ్ డాగ్' అనే ముద్దుపేరు ఎలా వచ్చిందో ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ, ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్‌ను బహిర్గతం చేసి, దానిని దెబ్బతీయడంలో తన పాత్రను ఆయన పూసగుచ్చినట్లు తెలిపారు. సీఐఏ కౌంటర్ ప్రొలిఫరేషన్ (అణువ్యాప్తి నిరోధక) విభాగానికి అధిపతిగా పనిచేసిన లాలర్, తొలినాళ్లలో ఏక్యూ ఖాన్ కార్యకలాపాలను అంచనా వేయడంలో తాము నెమ్మదిగా స్పందించామని అంగీకరించారు. "ఖాన్ కేవలం పాకిస్థాన్ కోసమే అణు సామగ్రిని సమకూర్చుకుంటున్నాడని భావించాం. కానీ అతను అంతర్జాతీయంగా అక్రమ వ్యాపారిగా మారతాడని ఊహించలేదు. అందుకే అతనికి 'మర్చంట్ ఆఫ్ డెత్' అని పేరు పెట్టాను" అని లాలర్ గుర్తుచేసుకున్నారు. ఖాన్ నెట్‌వర్క్ అనేక దేశాల అక్రమ అణు కార్యక్రమాలకు సాయం చేస్తోందని తమ పరిశోధనలో తేలిందని ఆయన తెలిపారు. ఇందులో పాకిస్థాన్ ప్రమేయం గురించి ప్రశ్నించగా, "ఏక్యూ ఖాన్ కొందరు పాకిస్థానీ జనరళ్లు, నేతలకు జీతాలిచ్చేవారు. అయితే ఇది కొందరు వ్యక్తులకు సంబంధించింది మాత్రమే, పాకిస్థాన్ అధికారిక విధానం కాదు" అని స్పష్టం చేశారు. అక్రమ అణు వ్యాపారులను ఎదుర్కోవడానికి తాము అనుసరించిన వినూత్న వ్యూహాన్ని లాలర్ వివరించారు. "అణు వ్యాపారాన్ని, వ్యాపారులను ఓడించాలంటే, నేనే ఒక వ్యాపారిగా మారాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు. ఈ వ్యూహంలో భాగంగా, తామే కొన్ని రహస్య కంపెనీలను సృష్టించి, అణు టెక్నాలజీ సరఫరా చేస్తున్నట్లు నమ్మించామన్నారు. అక్రమ అణు కార్యక్రమాలు నడుపుతున్న దేశాలకు ఉద్దేశపూర్వకంగా లోపభూయిష్టమైన, పనిచేయని పరికరాలను సరఫరా చేసి వారి ప్రయత్నాలను దెబ్బతీశామని చెప్పారు. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత, లిబియా అణు కార్యక్రమంపై ఆందోళనలు పెరిగాయని లాలర్ తెలిపారు. ఆ సమయంలో 'బీబీసీ చైనా' అనే ఓడను అడ్డగించి, అందులో ఉన్న లక్షలాది అణు సంబంధిత పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ సాక్ష్యాలను లిబియా అధికారుల ముందు ఉంచినప్పుడు, గదిలో సూది కిందపడినా శబ్దం వినిపించేంత నిశ్శబ్దం అలుముకుందని ఆయన ఆనాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత గడాఫీ తన అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నారని, అది తన కెరీర్‌లో అత్యంత సంతృప్తినిచ్చిన క్షణమని పేర్కొన్నారు. ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్ ఇరాన్‌కు కూడా అణు సాంకేతికతను అందించింది. సెంట్రిఫ్యూజ్ నమూనాలు, బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీ, చైనాకు చెందిన అణుబాంబు బ్లూప్రింట్‌ను కూడా ఖాన్ ఇరాన్‌కు చేరవేశాడని లాలర్ ఆరోపించారు. ఒకవేళ ఇరాన్‌కు అణ్వస్త్రం లభిస్తే, అది మధ్యప్రాచ్యంలో 'న్యూక్లియర్ మహమ్మారి' ఆవిర్భావానికి దారితీస్తుందని, ఇతర దేశాలు కూడా అణ్వాయుధాల కోసం పోటీపడతాయని హెచ్చరించారు. ఇక తనకు 'మ్యాడ్ డాగ్' అనే పేరు రావడం వెనుక ఉన్న కథను కూడా ఆయన పంచుకున్నారు. ఫ్రాన్స్‌లో పనిచేస్తున్నప్పుడు, ఉదయం జాగింగ్ చేస్తుండగా ఒక జర్మన్ షెపర్డ్ తనపై దాడి చేసిందని, దానితో పోరాడి బయటపడ్డానని తెలిపారు. దానికి రేబిస్ ఉండొచ్చని వైద్యులు చెప్పడంతో, తనకు రేబిస్ వస్తే ఎవరెవరిని కరవాలో ఒక జాబితా రాసుకున్నానని సరదాగా చెప్పారు. ఆ ఘటన తర్వాత తన సహచరులు తనను 'మ్యాడ్ డాగ్' అని పిలవడం మొదలుపెట్టారని అన్నారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని లాలర్ అభిప్రాయపడ్డారు. దక్షిణాసియాలో అణు యుద్ధం జరిగితే విజేతలుండరని, ప్రపంచవ్యాప్తంగా వినాశనం తప్పదని ఆయన హెచ్చరించారు. అణ్వాయుధాల పూర్తి నిర్మూలన సాధ్యం కాకపోయినా, వాటి వ్యాప్తిని నిరోధించడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## గచ్చిబౌలిలో రూ.14 కోట్ల భూమి కబ్జా..

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని విలువైన స్థలంపై కన్నేసిన ఓ వ్యక్తి నకిలీ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(జీపీఏ) సృష్టించి కబ్జా చేశాడు. మరో వ్యక్తికి ఆ స్థలాన్ని అమ్మేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించాడు. వాస్తవానికి నిషేధిత భూముల జాబితాలో ఉన్న ఆ ల్యాండ్‌ను రిజిస్ట్రేషన్ చేయడం కుదరదు. కానీ కబ్జాదారుడితో కుమ్మక్కైన జాయింట్ సబ్ రిజిస్ట్రార్.. కాసుల కక్కుర్తితో నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్ట్రేషన్ చేశాడు. స్థలం అసలు యజమాని ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తి కావడం, స్థానికంగా ఉండకపోవడంతో ఈ తతంగం మొత్తం నిరాటంకంగా జరిగిపోయింది. ఇటీవల నగరానికి వచ్చిన భూ యజమాని.. తన స్థలానికి ఈసీ తీసుకోవడంతో ఈ కబ్జా వ్యవహారం బయటపడింది. దీంతో పోలీసులను ఆశ్రయించి కబ్జాదారుడితో పాటు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పై కేసు పెట్టారు.

**నకిలీ జీపీఏ..**

ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన ఆర్వీ. రమణకుమార్(65)కు గచ్చిబౌలి టెలికామ్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీలోని సర్వే నం.91లో 700 చదరపు గజాల స్థలం ఉంది. మార్కెట్ విలువ ప్రకారం ప్రస్తుతం ఈ స్థలం విలువ రూ.14 కోట్లు. 1987లో రమణకుమార్ ఈ స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఘజియాబాద్‌లో ఉంటున్న రమణకుమార్ తరచుగా హైదరాబాద్ వచ్చి స్థలాన్ని చూసి వెళ్లేవాడు. ఇటీవల సదరు భూమిపై ఈసీ తీసుకోగా.. ఆ స్థలాన్ని చిట్టినీడి శేఖర్ బాబు అనే వ్యక్తి కొన్నట్లు రికార్డైంది. దీంతో ఆందోళన చెందిన రమణకుమార్ ఏం జరిగిందని ఆరా తీయగా.. కర్మన్‌ఘాట్‌కు చెందిన శ్రీకాంత్ చిగులూరి అనే వ్యక్తి నకిలీ జీపీఏ సృష్టించి తన స్థలాన్ని శేఖర్ బాబుకు అమ్మినట్లు బయటపడింది.

**నిషేధిత జాబితాలో ఉన్నా..**

రమణకుమార్‌కు చెందిన ఈ 700 గజాల స్థలం నిషేధిత జాబితాలో ఉంది. అంటే, నిబంధనల ప్రకారం ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి వీలులేదు. అయినప్పటికీ రంగారెడ్డి జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఈ భూమిని శేఖర్ బాబు పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో రమణకుమార్ సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులను ఆశ్రయించగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌తోపాటు శ్రీకాంత్ చిగులూరి, చిట్టినీడి శేఖర్ బాబు సహా ఈ భూమి అమ్మకానికి సహకరించిన పలువురు ఇతర నిందితులపై కేసు నమోదు చేశారు.

## కెనడా కీలక నిర్ణయం... భారత సంతతి కుటుంబాలకు భారీ ఊరట!

కెనడా ప్రభుత్వం తమ పౌరసత్వ నిబంధనలను సవరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్పుల వల్ల విదేశాల్లో జన్మించిన కెనడియన్లకు, ముఖ్యంగా వేలాది భారత సంతతి కుటుంబాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది. పౌరసత్వ చట్టంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన 'బిల్ సి3'ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ కొత్త నిబంధనల ద్వారా విదేశాల్లో జన్మించిన లేదా దత్తత తీసుకున్న పిల్లలున్న కుటుంబాలకు న్యాయం జరుగుతుందని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి లీనా మెట్‌లెజ్ డియాబ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లీనా మెట్‌లెజ్ మాట్లాడుతూ, "గత చట్టాల వల్ల పౌరసత్వానికి దూరమైన వారికి ఈ బిల్లు తిరిగి ఆ హక్కును కల్పిస్తుంది. ఆధునిక కుటుంబాలు నివసించే విధానాలకు అనుగుణంగా భవిష్యత్తు కోసం స్పష్టమైన నియమాలను నిర్దేశిస్తుంది. ఈ మార్పులు కెనడా పౌరసత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయి, పరిరక్షిస్తాయి" అని వివరించారు. ఈ సంస్కరణలను కెనడియన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ కూడా స్వాగతించింది.

**ఏమిటీ సమస్య? ఏమిటీ పరిష్కారం?**

2009లో కెనడా ప్రభుత్వం 'ఫస్ట్ జనరేషన్ లిమిట్' అనే నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం, కెనడాలో పుట్టని ఒక కెనడియన్ పౌరుడు, తమకు విదేశాల్లో పుట్టిన పిల్లలకు పౌరసత్వాన్ని నేరుగా అందించలేరు. తల్లిదండ్రులలో కనీసం ఒకరైనా కెనడాలో జన్మించి లేదా సహజసిద్ధంగా పౌరసత్వం పొంది ఉండాలనే షరతు ఉండేది. దీనివల్ల చాలా మంది తమను తాము కెనడియన్లుగా భావించినప్పటికీ, చట్టపరంగా పౌరసత్వానికి దూరమయ్యారు. వీరిని తరచూ "లాస్ట్ కెనడియన్స్" (కోల్పోయిన కెనడియన్లు) అని పిలిచేవారు. అయితే, 2023 డిసెంబర్‌లో అంటారియో సుపీరియర్ కోర్టు ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఫెడరల్ ప్రభుత్వం ఈ తీర్పును గౌరవిస్తూ అప్పీల్‌కు వెళ్లకూడదని నిర్ణయించుకుంది. దీని ఫలితమే తాజా బిల్లు. కొత్త బిల్లు ప్రకారం, "సబ్‌స్టాన్షియల్ కనెక్షన్ టెస్ట్" (గణనీయమైన అనుబంధాన్ని నిరూపించే పరీక్ష) అనే కొత్త నిబంధనను చేర్చారు. దీని కింద, కెనడాలో పుట్టకపోయినా పౌరసత్వం కలిగిన తల్లి లేదా తండ్రి, తమ పిల్లల జననం లేదా దత్తతకు ముందు కనీసం 1,095 రోజులు (సుమారు 3 సంవత్సరాలు) కెనడాలో నివసించినట్లు నిరూపించుకుంటే, తమ పిల్లలకు పౌరసత్వాన్ని అందించవచ్చు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా వంటి దేశాలలో ఇప్పటికే ఇలాంటి నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ మార్పులను అమలు చేయడానికి ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా (IRCC) విభాగానికి కోర్టు జనవరి 2026 వరకు గడువు ఇచ్చింది.

## బహ్రెయిన్‌హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు

బహ్రెయిన్‌హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ విమానాన్ని అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముంబైకి మళ్లించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. GF274 విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ ఐడీకి ఒక ఈమెయిల్ వచ్చింది. విమానంలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. దీంతో, శనివారం రాత్రి 10:20 గంటలకు బహ్రెయిన్‌లో బయలుదేరి, ఆదివారం ఉదయం 4:55 గంటలకు హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిన విమానాన్ని ముంబైకి మళ్లించారు. అక్కడ విస్తృత తనిఖీల అనంతరం, విమానం ముంబై నుంచి బయలుదేరి ఉదయం 11:31 గంటలకు హైదరాబాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనపై గల్ఫ్ ఎయిర్ సంస్థ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని ముంబైకి మళ్లించినట్లు తెలిపింది. సంబంధిత అధికారులు అవసరమైన భద్రతా నిబంధనలను పూర్తి చేసిన తర్వాత, విమానం సురక్షితంగా హైదరాబాద్‌కు చేరుకుందని వివరించింది. హైదరాబాద్ విమానాశ్రయాలకు ఇలాంటి బాంబు బెదిరింపులు రావడం ఇటీవల కాలంలో ఇది మూడోసారి.

# ప్రీలాంచ్ మోసాలకు అడ్డుకట్టపడేనా..?

- వేలకోట్ల దోపిడీ జరుగుతున్నా ప్రభుత్వ చర్యలు శూన్యం..
- ఎవరు తీరుస్తారు బాధితుల మనో వేదన..?
- మళ్ళీ మళ్ళీ ఇలాంటి మోసాలు జరుగుతూనే ఉన్నాయి..
- ఇది చట్ట విరుద్ధమైనా రియల్టర్లు డోంట్ కేర్ అంటున్నారు..
- ప్రజల అత్యాశ, ఈజీ మనీ ఇవే వారికి పెట్టుబడులు..
- వేలసంఖ్యలో బాధితులు రోడ్లమీదకు వస్తున్నా ఫలితం శూన్యం..
- ప్రీలాంచ్ పేరుతో దగా చేసిన కొందరిని అరెస్ట్ చేసినా ఏమిటి లాభం..
- అరెస్టైన వారానికే బెయిల్ మీద రావడం.. అక్రమార్జనతో జల్సాలు చేయడం..
- చట్టాలలోని లొసుగులను ఆధారంగా చేసుకుని మరోచోట మోసాలకు తెర తీస్తున్న వైనం..
- ప్రభుత్వాన్ని వ్యవస్థలను డబ్బుతో కొనేస్తున్న అక్రమార్కులు..
- ప్రీలాంచ్ వ్యవహారాలపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




**(స్పెషల్ కరస్పాండెంట్) :**
**హైదరాబాద్, నవంబర్ 24 (భారత శక్తి ) :**

గత కొన్ని సంవత్సరాలుగా. రియల్ ఎస్టేట్ రంగంలో "ప్రీలాంచ్ ఆఫర్లు", "ప్రీబుకింగ్స్", "స్పెషల్ ఎర్లీ బర్డ్ స్కీమ్" పేర్లతో జరుగుతున్న భారీ మోసాలు ప్రజలను అడ్డగోలుగా, గణనీయంగా దెబ్బతీస్తున్నాయి. ఒక గూడును సంపాదించాలని కలగా పెట్టుకున్న మధ్యతరగతి కుటుంబాలు ఈ పథకాలలో పెట్టుబడి పెట్టి వేలకోట్ల రూపాయలు కోల్పోతున్నారు. కానీ మోసగాళ్లపై ప్రభుత్వ చర్యలు మాత్రం ఉండటం లేదు.. అసలు ఇలాంటి వారిని ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు..

**అసలు ప్రీలాంచ్ అంటే ఏమిటి.. ? :**

సాధారణంగా ప్రీలాంచ్ లేదా ప్రీ సేల్.. అంటే ప్రాజెక్టు అధికారిక అనుమతులు పూర్తయ్యే ముందు, ప్రజలకు "త్వరలో వస్తుంది" అంటూ ఒక ఆఫర్ చూపించి బుకింగ్స్ తీసుకోవడం. మాయమాటలు చెప్పి ఆకర్షించడం.. ఆశ చూపించడం..

ధర తక్కువగా ఉంటుందని ఊదరగొడతారు.. తక్షణమే అడ్వాన్స్ చెల్లిస్తే మరింత లాభం ఉంటుందని ఒత్తిడి తీసుకుని వస్తారు.. అదేవిధంగా ప్రీలాంచ్ స్పెషల్ రేట్.. మీరు ఊహించని ధరలు.. ఇది ఇవాళ్టివరకు మాత్రమే.. అంటూ హడావుడి చేసి అమాయకులను ఆలోచనల్లో పడవేయడం.. ఇలాంటి వ్యవహారాలు చాలా వరకు మోసాలకు దారితీస్తున్నాయి.

**మోసాలు ఎలా జరుగుతున్నాయి.. ?**

ఎలాంటి అనుమతులు లేకుండానే అమ్మకాలు చేస్తున్నారు.. రేరాలో నమోదు కాకుండా.. జీ.హెచ్.ఎం.సి.. డీటీసీపీ లే అవుట్ క్లియరెన్స్ లేకుండానే ప్రజల వద్ద డబ్బు వసూలు చేస్తున్నారు.. .ఆకర్షణీయమైన 3D మోడల్స్, ఫ్రాడ్ సర్టిఫికేట్లు చూపించడం.. అందమైన బ్రోషర్లు, గ్రాఫిక్స్ తో కూడిన వీడియోలు చూపించి నమ్మించడం.. నట్టేట ముంచడం జరుగుతోంది.. కొన్ని కంపెనీలు వేరే ప్రాజెక్టుకు ఉన్న అనుమతుల పత్రాలను చూపించి చాలా మందిని మోసం చేశాయి. అడ్వాన్స్ రిఫండబుల్ అంటూ మోసం చేస్తారు.. డబ్బు తిరిగి ఇస్తామని చెప్పి నమ్మిస్తారు.. మళ్ళీ మళ్ళీ పెట్టుబడులు పెట్టండి అంటారు.. కొంత ఫైనాన్స్ సమస్య వచ్చింది.. కొత్త ఇన్వెస్టర్ వస్తున్నారు.. అప్పుడు మీ పెట్టుబడులు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలుకుతారు..

*** ఎందుకు వేలకోట్ల దోపిడీ జరుగుతోంది.. ?**

రియల్ ఎస్టేట్ బూమ్ రావడం.. ఐటీ ఉద్యోగుల కొనుగోలు శక్తి పెరుగుతుండటం.. కొత్తగా సంపాదించే యువత వేగంగా ఇన్వెస్ట్ చేయాలనే ఉత్సాహం.. ఆన్‌లైన్ ప్రచారం, సోషల్ మీడియా మార్కెటింగ్.. ఇవన్నీ ఒక ఎత్తైతే చట్టాల అమల్లో బలహీనత మరో కారణం అవుతోంది..

*** ఈ అంశాలన్నీ కలిసి మోసగాళ్లకు స్వర్గధామంగా మారాయి.**

*** ప్రభుత్వ చర్యలు శూన్యం ?**

ఫిర్యాదులు వచ్చిన తర్వాతనే స్పందించడం.. ముందస్తు చర్యలు లేకపోవడం.. మోసాలు జరుగుతున్నప్పుడు పరిశీలన లేకపోవడం...

మొత్తం నష్టం జరిగిన తర్వాత ఎఫ్.ఐ.ఆర్.లు, విచారణలు మొదలవుతాయి... ఇదొక పెద్ద మైనస్.. అంతే కాకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయం లేకపోవడం ఒకటి..

అదే విధంగా జీ.హెచ్.ఎం.సి., డీటీసీపీ, రేరా, రెవెన్యూ శాఖలకు సమాచార మార్పిడిలో లోపాలు... మరీ ముఖ్యంగా రేరా పనితీరు అత్యంత బలహీనంగా ఉండటం.. అధికారులు లంచాలకు లొంగిపోవడం.. రేరా నమోదు లేని కంపెనీలను ముందే బ్లాక్ చేయాలి, కానీ అది జరగడం లేదు. పెద్ద కంపెనీలకు రాజకీయ సంబంధాలు.. కొన్ని డెవలపర్లకు రాజకీయ మద్దతు ఉండడం వల్ల కఠిన చర్యలకు తావు లేకుండా పోతోంది..

*** బాధితుల ఆవేదన :**

జీవితాంతం కష్టపడి దాచుకున్న సొమ్ము




పోగొట్టుకుని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిపోయాయి.. చాలామంది సర్వీస్ అనంతరం వచ్చిన పీ.ఎఫ్., సేవింగ్స్, గోల్డ్ లోన్స్, బ్యాంకుల లోన్స్ వీటన్నిటినీ పెట్టుబడిగా పెట్టి నిలువునా మునిగిపోతున్నారు.. ఇటు తాము పెట్టిన పెట్టుబడి ఉష్ కాకీ అయిపోయింది.. కంపెనీలు ప్రామిస్ చేసినట్లు రీఫండ్ కూడా లేదు.. అసలు ప్రాజెక్టు అంటూ ఏమీ ఉండదు..అంతా శూన్యం అయిపోతుంది.. ఇక న్యాయం కోసం కోర్టులకు వెళ్తే సంవత్సరాల సమయం పడుతోంది..

కోర్ట్ కేసులు పెండింగ్ లో ఉండటం.. పోలీసు విచారణ సరిగా జరగకపోవడం.. అక్రమార్కులపైన ఎఫ్.ఐ.ఆర్ నమోదు అయినా వారి ఆస్తులను స్వాధీనం చేసుకోకపోవడం జరుగుతోంది.. సైబర్ క్రైమ్ స్థాయిలో ఈ అక్రమార్కులు హ్యాండిల్ చేస్తుండటం కూడా జరుగుతోంది.. ప్రీలాంచ్ మోసాలు అనేవి రియల్ ఎస్టేట్ ఫ్రాడ్ అయినప్పటికీ కొన్ని కేసులను "ఆర్థిక వివాదం" అంటూ కోర్టుల్లో చిన్నచూపు చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

*** పరిష్కార మార్గాలు : నిపుణుల సూచనలు :**

రేరా కఠినంగా వ్యవహరించాలి.. అలాగే రేరా అనుమతులు లేని ప్రాజెక్టులు ఏదైనా ప్రకటన ఇచ్చినవెంటనే ఆ సంస్థను నిషేధించాలి..

అనుమతులు రాలేదంటే అడ్వాన్స్ తీసుకోవడం నేరంగా పరిగణించాలి.. సంస్థ చేసే ప్రతి ప్రచారంలో రేరా రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరిగా చూపించాలి.. ప్రీలాంచ్ బుకింగ్స్‌పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి.. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ ఏర్పాటు చేయాలి..

ప్రజలు ఏ ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయో చెక్ చేసుకోవాలి.. డెవలపర్ వద్ద డిపాజిట్లను ఎస్క్రో ఖాతాలో ఉంచడం చేయాలి..

ప్రజలకు కొన్ని సూచనలు.. రేరా నమోదు లేకుండా ఒక్క పైసా కూడా చెల్లించవద్దు.. ప్రకటనలకంటే ముందుగా అధికారిక సర్టిఫికేట్లు చూడండి.. బిల్డర్ చరిత్ర, గత ప్రాజెక్టులు పరిశీలించండి.. అధిక డిస్కౌంట్లు చూసి మోసపోకండి.. అన్ని చెల్లింపులకు రసీదు తప్పనిసరిగా తీసుకోండి..

అనుమతులు లేని ప్రీలాంచ్ ప్రాజెక్టులు ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో అతిపెద్ద మోసాలుగా మారాయి. డబ్బు సంపాదించాలనే ఆకాంక్ష, ఇళ్ళ కల, అతి నమ్మకం.. ఇవన్నీ కలసి వేలకోట్ల దోపిడీకి దారితీస్తున్నాయి. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదకర దిశలో సాగుతుంది.

దురదృష్టం ఏమిటంటే రాష్ట్రంలో ప్రీలాంచ్ పేరుతో జరుగుతున్న రియల్ ఎస్టేట్ మోసాలు నియంత్రణలోకి రావడంలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు, నకిలీ ప్రచారాలు, తక్కువ ధరల ఆఫర్లతో ప్రజల వద్ద నుంచి వసూలు చేసిన డబ్బు తిరిగి రాక వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. బాధితులు ప్రతిపక్ష పార్టీల వద్దకు, పోలీసులకు, రేరా అధికారులకు ఫిర్యాదులు చేసినా, చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి.. రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి చెందుతున్నపుడు నియంత్రణ సంస్థలు తగిన చర్యలు తీసుకోకపోతే, రాబోయే కాలంలో మోసాల పరిమాణం ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రీలాంచ్ మోసాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, మోసగాళ్లను కఠినంగా శిక్షించాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " డిమాండ్ చేస్తోంది..

## భారత్‌లో అనేక పేలుళ్లకు పాక్ ప్రణాళిక

**: ఫడణవీస్**



ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై తాజాగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ పాకిస్థాన్‌పై పలు ఆరోపణలు చేశారు. పొరుగునున్న పాక్ ఎర్రకట వద్ద పేలుడుకు కుట్ర పన్నిందన్నారు. శనివారం 26/11 ముంబయి పేలుళ్ల స్మారక కార్యక్రమంలో మాట్లాడుతూ ఫడణవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫరీదాబాద్‌లోని ఉగ్ర మాడ్యూల్‌ను భద్రతాధికారులు ఛేదించడాన్ని ప్రశంసించారు. మాడ్యూల్ నుంచి 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. దీని కారణంగా ముంబయితో సహా అనేక నగరాల్లో ఉగ్రదాడులు జరగకుండా నిరోధించగలిగామన్నారు. యుద్ధంలో నేరుగా భారత్‌ను ఓడించలేని పాక్.. ఇలాంటి ఉగ్రదాడులకు పాల్పడుతోందన్నారు. ఎర్రకోట వద్ద బాంబు పేలుడుకు ఆ దేశమే కుట్ర పన్నిందన్నారు. భారత్‌లోని అనేక ప్రాంతాల్లో బాంబు పేలుళ్లకు ప్రణాళికలు చేసిందన్నారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడితో పాటు ఎర్రకోట పేలుడు గురించి ఫడణవీస్ మాట్లాడారు. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాద ముప్పు ఇంకా కొనసాగుతోందని.. దేశం అప్రమత్తంగా ఉండాలని ఆయన వ్యాఖ్యానించారు.

## శబరిమలలో అన్నదాన సత్రం..
## రోజు 10 వేలమందికిపైగా భక్తులకు ఆహారం!

పథనంతిట్ట: కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహిస్తున్నారు. మలికప్పురం ఆలయం వెనుక ఉన్న ఈ సత్రంలో రోజు 10 వేలమందికిపైగా భక్తులకు మూడు పూటలా ఉచితంగా ఆహారం అందజేస్తున్నారు. ఇటీవల మండల మకరవిలక్కు వార్షిక తీర్థయాత్ర ప్రారంభం కాగా.. ఇక్కడ భోజనం చేసినవారి సంఖ్య శనివారం నాటికి లక్ష దాటింది. శబరిమలలోని అన్నదాన సత్రం ఆసియాలోనే అతిపెద్ద అన్నదాన మండపాల్లో ఒకటి. ఒకేసారి వెయ్యిమందికిపైగా భక్తులకు వడ్డించే ఏర్పాట్లు ఉన్నాయి.

## ఎక్కడో ఏదో తప్పు జరిగింది.. : ప్రశాంత్ కిశోర్

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, దీనిని నిరూపించేందుకు తన వద్ద ఆధారాలు లేవన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇది తనకు బాధాకరమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన



అభిప్రాయాలకు.. వచ్చిన ఫలితాలకు పొంతనలేదన్నారు. ఎక్కడో ఏదో తప్పు జరిగిందని తాను నమ్ముతున్నానన్నారు. ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. 'ఈవీఎంలు తారుమారయ్యాయని చెప్పాలని కొందరు నన్ను అడుగుతున్నారు. ఓడిన తర్వాత చేసే ఆరోపణలు ఇవి. దీనికి సంబంధించి నా దగ్గర ఆధారాలు లేవు. కానీ, చాలా విషయాలు సరిపోలడం లేదు. ప్రాథమికంగా ఏదో జరిగినట్లు నాకు అన్పిస్తోంది. అదేంటో తెలియదు' అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్డీయే కూటమి రూ.10వేలు అందజేయడంపై ఆయన విమర్శలు చేశారు. ఓటమి నేపథ్యంలో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. బిహార్‌లో 243 అసెంబ్లీ సీట్లకు ఇటీవల ఎన్నికలు జరగ్గా.. ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. 238 సీట్లకు ప్రశాంత్ కిశోర్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయగా.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఓటమికి 100 శాతం తానే బాధ్యత తీసుకుంటానని ఇటీవల ఆయన పేర్కొన్నారు.

## జపాన్ హద్దులు దాటింది.. చైనా హెచ్చరిక!

తైవాన్ వ్యవహారంలో సైనికపరంగా జోక్యం చేసుకునే అవకాశం లేకపోలేదంటూ జపాన్ నూతన ప్రధాని సనై తకాయిచి చేసిన వ్యాఖ్యలను చైనా తీవ్రంగా ఖండించింది. వాటిని దిగ్భ్రాంతికరమైనవిగా పేర్కొంది. ఈ వ్యాఖ్యల ద్వారా టోక్యో తన హద్దులను దాటిందని చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మండిపడ్డారు. తైవాన్ తమ దేశంలో అంతర్భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో చైనా నౌకాదళ ముట్టడి, ఇతరత్రా దుందుడుకు చర్యలు.. జపాన్ సైనికపరమైన జోక్యానికి కారణం కావచ్చని ఇటీవల తకాయిచి వ్యాఖ్యానించారు. దీన్ని ఖండిస్తూ.. వాంగ్ యీ పేరిట చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. "తైవాన్ విషయంలో సైనిక జోక్యానికి యత్నిస్తామని జపాన్ నేతలు బహిరంగంగా తప్పుడు సంకేతాలు పంపడం, సంబంధం లేని విషయాలపై మాట్లాడటం దిగ్భ్రాంతికరం. ఈ వ్యవహారంలో రెడ్ లైన్ దాటారు. మేం దీటుగా స్పందిస్తాం" అని వాంగ్ యీ పేర్కొన్నారు. జపాన్ సైనికవాదం తిరిగి పుంజుకోకుండా నిరోధించాల్సిన బాధ్యత అన్ని దేశాలపై ఉందని వాంగ్ యీ తెలిపారు. జపాన్ ప్రధాని తకాయిచి అంతర్జాతీయ చట్టాలను, దౌత్య నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ బీజింగ్ ఇప్పటికే ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్‌కు ఓ లేఖ రాసింది. ఆ దేశం సాయుధ జోక్యానికి యత్నిస్తే.. అది



దురాక్రమణ చర్యే అవుతుందని పేర్కొంది. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకుంటామని స్పష్టం చేసింది.